# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 115 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 28 - ఏప్రిల్ - 2025


## నేడు బీఆర్ఎస్

# రజతోత్సవ సభ

### సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది.

- గులాబీమయం అయిన ఎల్కతుర్తి
- ఎర్రవెల్లి నుంచి హెలికాప్టర్ లో విచ్చేసిన కేసీఆర్
- గులాబీ జెండాలు రెపరెపలాడిస్తూ తమ నాయకుడికి స్వాగతం పలికారు.
- 'జై కేసీఆర్', 'జై తెలంగాణ' అంటూ పెద్ద పెట్టున నినాదాలు




హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన పార్టీ మిగతా..2లో

## తెలంగాణ కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు




ప్రస్తుత సీఎస్ శాంత కుమారి ఈనెల 30వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు.

ఆమె స్థానంలో ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు కొత్త సీఎస్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.

తెలంగాణ రాష్ట్ర కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ శాంత కుమారి ఈనెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు మిగతా..2లో

## మోదీ నాయకత్వంలో

# భారత్ పలుకుబడి పెరిగింది

- అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మేధావుల సదస్సు
- హాజరైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సత్యకుమార్
- తెలంగాణలో అధికారంలోకి వస్తామని, తమిళనాడులో డీఎంకేను ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.
- రాజ్యాంగం గురించి మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్ రెడ్డి స్పష్టం



హైదరాబాద్ : దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్న విమర్శలు సరి కాదని, బీజేపీ శ్రేణులు ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. దక్షిణ భారతానికి బీజేపీ అన్యాయం చేస్తుందని, పార్లమెంట్ సీట్లు కుదిస్తారని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాదిలో కూడా బీజేపీ విస్తరిస్తుందని స్పష్టం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కర్ణాటక, తెలంగాణలో అధికారంలోకి వస్తామని, తమిళనాడులో డీఎంకేను ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ భవానీపురంలో నిర్వహించిన మేధావుల సదస్సులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మిగతా..2లో

## శ్రీవారి భక్తులకు అలర్ట్

### - వీఐపీ, సిఫార్సు లేఖలపై కీలక నిర్ణయం

వేసవి సెలవుల్లో వీఐపీ, సిఫార్సు లేఖలపై

దర్శనాలు రద్దు అన్న టీటీడీ సభ్యుడు జ్యోతుల నెహ్రూ

ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో భక్తులకు అనుమతి యథాతథం




తిరుమల: వేసవి సెలవుల్లో తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తుల తాకిడి ఎక్కువగా ఉండనుంది. ఈ నేపథ్యంలో వీఐపీ, సిఫార్సు లేఖలపై దర్శనాలు రద్దు చేయాలనే నిర్ణయం తీసుకుంటున్నట్లు టీటీడీ బోర్డు సభ్యుడు, కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం నాడు మీడియాతో మాట్లాడారు. మే, జూన్ రెండు నెలలపాటు హాలిడేస్ కారణంగా కుటుంబాలతో తిరుపతికి వచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెప్పారు. భక్తులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే మే 1 నుంచి జూన్ 30 వరకు వీఐపీ దర్శనాలతో పాటు సిఫార్సు లేఖలపై సేవలు, బ్రేక్ దర్శనాలు, సుప్రభాతం దర్శనాలు రద్దు చేస్తున్నట్లు జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. దర్శనాలు యథాతథం : సిఫారసు లేఖలతో తిరుమల శ్రీవారి దర్శనంపై జ్యోతుల నెహ్రూ ఇవాళ వివరణ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో భక్తులకు అనుమతి యథాతథమని స్పష్టంచేశారు. బోర్డు సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మే, జూన్‌కు ముందుగా లేఖలు తీసుకున్న భక్తుల దర్శనాలు యథాతథంగా జరుగుతాయని పేర్కొన్నారు. మరోవైపు వేసవి సెలవులు, వారాంతం నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. సర్వదర్శనం టోకెన్ల కోసం వచ్చిన భక్తులతో మిగతా..2లో

## ఉగ్రదాడి కారకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

# ప్రధాని మోదీ వార్నింగ్?

- పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ
- 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్నవారందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు
- "పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల నిరాశను, వారి పిరికితనాన్ని చాటుతోంది.
- మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు.
- దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు.




ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్నవారందరూ మిగతా..2లో

## అమరావతికి ప్రధాని మోదీ:...

# మే 2న పనుల పునఃప్రారంభం

### అమరావతి అందరి రాజధాని

- మోదీ పర్యటన ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశాలు
- అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.
- మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



అమరావతి : మే 2వ తేదీన అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో... ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. అమరావతి అందరి రాజధాని అని స్పష్టం చేశారు. మిగతా..2లో

## వానలే వానలు..




- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.
- కొన్ని ప్రాంతాల్లో ఎండలు.. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.
- హైదరాబాద్ వాతావరణ శాఖ పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది.

అమరావతి: ద్రోణి ప్రభావంతో ఆదివారం, సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది..

## స్వామి వారి చందనోత్సవం..

# సమీక్షించిన హోం మంత్రి

- సింహాచలంలో కొలువు తీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి చందనోత్సవం మరికొద్ది రోజుల్లో నిర్వహించనున్నారు.
- ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు.
- చందనోత్సవం నేపథ్యంలో సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.




విశాఖపట్నం, ఏప్రిల్ 27: సింహాచలంలో కొలువు తీరిన శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి ఆదివారం సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు.

## ఏపీలో కాంగ్రెస్ పార్టీ నేత

# దారుణ హత్య

- ఏపీలో కాంగ్రెస్ పార్టీ నేత దారుణ హత్యకు గురయ్యారు.
- అనంతపురం జిల్లా ఆలూరులో ఆయనను ప్రత్యర్థులు దాడి చేసి హత్య చేశారు.
- కాంగ్రెస్ పార్టీ నేత లక్ష్మీనారాయణ దారుణ హత్యపై ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి స్పందించారు.
- లారీతో ఢీ కొట్టి,వేట కొడవళ్ళతో నరికి ఆయనను చంపారని



అనంతపురం, ఏప్రిల్ 27: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆలూరులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మీనారాయణ ఆదివారం దారుణ హత్యకు గురయ్యారు. ఆయన్ని ప్రత్యర్థులు మారణాయుధాలతో దాడి చేసి హతమార్చారు. స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులు ఈ హత్యపై సమాచారం అందించారు. దీంతో పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొన్నారు. అనంతరం లక్ష్మీనారాయణ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం గుంతకల్లు మిగతా..2లో

## అమరావతికి ప్రధాని మోదీ:...

# మే 2న పనుల పునఃప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధితో ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా, అమరావతిలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.ప్రధాని పర్యటన ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. మోదీ మే 2న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం చేరుకుని, హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. సాయంత్రం 4 గంటల నుంచి జరిగే సభలో పాల్గొంటారు. ఇందుకోసం వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాల్లో సభాస్థలి, హెలిప్యాడ్‌లు, పార్కింగ్ సహా భారీ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 28 నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలు నియమించారు. మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతి పునఃప్రారంభానికి ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి

రజతోత్సవ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో సభా స్థలికి విచ్చేశారు. హెలికాప్టర్ ల్యాండ్ అయిన వెంటనే పార్టీ నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు కేసీఆర్‌ను వేదిక వద్దకు ఆహ్వానించారు. హెలికాప్టర్‌లో ఉండగానే కేసీఆర్ కిందకు చూస్తూ సభకు హాజరైన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం తెలిపారు. ఆయన్ను చూసేందుకు సభా ప్రాంగణంలో పెద్ద ఎత్తున గుమిగూడిన ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహం ప్రదర్శించారు. 'జై కేసీఆర్', 'జై తెలంగాణ' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ తమ మద్దతును తెలియజేశారు. గులాబీ జెండాలు రెపరెపలాడిస్తూ తమ నాయకుడికి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది. వేదికకు కిలోమీటర్ల దూరం వరకు ప్రజలు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు తమ ఆటపాటలతో సభకు వచ్చిన వారిలో ఉత్సాహం నింపారు. తెలంగాణ పాటలకు అనుగుణంగా పలువురు కార్యకర్తలు, ప్రజలు నృత్యాలు చేస్తూ కనిపించారు. మొత్తం మీద సభా ప్రాంగణం సందడిగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది.

# వానలే వానలు..

మరికొన్నిచోట్ల ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ రోజు తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా.. ఆదివారం ఉదయం నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి జిల్లాలో వర్షం కురిసింది.. ఇదిలాఉంటే.. ఉత్తర తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వాడగలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా మెదక్ లో 42.9, కనిష్టంగా హనుమకొండ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏపీలో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పలుచోట్ల పడే అవకాశం ఉందని.. 30 -40 కిమీ వేగంతో ఈదురుగాలులు కూడా వీయవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.. ఇక దక్షిణ కోస్తాలో చూస్తే ఆదివారం, సోమవారం వాతావరణం పూర్తిగా పొడిగా ఉండే అవకాశం ఉంది. ఆదివారం అల్లూరి జిల్లా కూనవరం, కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లో తీవ్రవడగాలులు,17 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

## మోదీ నాయకత్వంలో భారత్ పలుకుబడి పెరిగింది

ఈ సదస్సులో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ కరడుగట్టిన జాతీయవాది, దేశభక్తిపరుడని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్?ను ఆనాడు కాంగ్రెస్ నేతలు ఓడించే ప్రయత్నం చేశారని, ఎన్నో అవమానాలకు గురి చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. మోదీ నాయకత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ పలుకుబడి పెరిగిందని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. దక్షిణాది రాష్ట్రాలకు ఏ రకంగానూ నష్టం చేకూర్చే పని బీజేపీ చేయబోదన్నారు. అంబేద్కర్, ఆయన రచించిన రాజ్యాంగం గురించి మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తి లక్ష్యంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీకి పేదల గురించి ఏమి తెలుసని, రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకున్నంత మాత్రాన పేదల గుండెచప్పుడు రాహుల్?కు తెలియదని ఎద్దేవా చేశారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ స్మృత్యర్థం దేశంలో పంచతీర్థాలను మోదీ ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. తప్పులు చేయడం అలవాటుగా మార్చుకున్న కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## శ్రీవారి భక్తులకు అలర్ట్ - వీఐపీ, సిఫార్సు లేఖలపై కీలక నిర్ణయం

శ్రీవారిమెట్టు మార్గంలో శనివారం తెల్లవారుజామునుంచే ట్రాఫిక్ స్తంభించింది. చిన్నారులతో వచ్చిన తల్లిదండ్రులు అల్లాడిపోయారు. ఎస్ఎస్‌డీ టోకెన్ల కోసం క్యూలో ఉన్న భక్తులు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. నెలల చిన్నారులతో క్యూలైన్‌లో ఉన్న తల్లుల పరిస్థితి వర్ణనాతీతం. తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు 31 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. శనివారం నాడు స్వామివారిని 82,811 మంది భక్తులు దర్శించుకోగా, 34,913 మంది తలనీలాలు సమర్పించారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.24 కోట్లు వచ్చింది. మరోవైపు తిరుమలలో పోలీసుల హైఅలర్ట్ కొనసాగుతోంది. నిఘావర్గాల హెచ్చరికలు, ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాలతో చెకింగ్స్ చేపట్టారు. బస్టాండ్లు, హోటళ్లు, మఠాల వద్ద బాంబ్, డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఘాట్ రోడ్లలో పలుచోట్ల వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

## తెలంగాణ కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు

కొత్త సీఎస్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనున్నది.

### భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

పరిపాలనలో ప్రక్షాళన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పులు చేపట్టారు. ఈ మేరకు నిర్వహణ అవసరాల దృష్ట్యా పలువురు అధికారులను బదిలీ చేశారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్.. ఇండస్ట్రీ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్.. పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్.. పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా టీకే శ్రీదేవి.. కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్.. ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితా సబర్వాల్.. పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఇలంబర్తి.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్.. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె.శశాంక.. జెన్‌కో సీఎండీగా ఎస్.హరీష్.. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ.. దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్.వెంకటరావు.. సెర్ప్ అదనపు సీఈవోగా పి.కాత్యాయనీదేవి నియమితులయ్యారు.

## ఏపీలో కాంగ్రెస్ పార్టీ నేత దారుణ హత్య

ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు పాత కక్షలే కారణమని పోలీసులు స్పష్టం చేశారు. మృతుడు లక్ష్మీ నారాయణపై గతంలో అనేక కేసుల్లో నిందితుడని పోలీసులు తెలిపారు. ఆలూరిలోని వైకుంఠం శ్రీరాములు అనే వ్యక్తి హత్య కేసులో అతడు ప్రధాన నిందితుడని చెప్పారు. గుంతకల్లులో సెటిల్‌మెంట్లు దందాల కోసం లక్ష్మీనారాయణ కార్యాలయం సైతం ఏర్పాటు చేసుకున్నాడని వివరించారు. అయితే ఓ సెటిల్‌మెంట్ చేసి మధ్యాహ్నం ఇంటికి వెళ్లున్న సమయంలో కాపు కాచి ప్రత్యర్థులు అతడిని హత్య చేశారన్నారు.

### స్పందించిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల..

కాంగ్రెస్ పార్టీ నేత లక్ష్మీనారాయణ దారుణ హత్యపై ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి స్పందించారు. ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణ హత్య ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. లారీతో ఢీ కొట్టి,వేట కొడవళ్ళతో నరికి ఆయనను చంపారని తెలిపారు. ఈ హత్య ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. ఈ హత్యపై పోలీసు శాఖ అత్యున్నత విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఈ హత్య కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# స్వామి వారి చందనోత్సవం.. సమీక్షించిన హోం మంత్రి

మొదటి పేజీ తరువాయి



వారి చందనోత్సవంకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆదివారం సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం చందనోత్సవంకు సంబంధించిన ఏర్పాట్లును ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలను దేవస్థానం ఉన్నతాధికారులకు ఆమె చేశారు. అనంతరం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. చందనోత్సవం నేపథ్యంలో సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామి వారిని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. అయితే అంతరాలయ దర్శనాలు ఉదయం ఆరు గంటలతో ముగిస్తాయని స్పష్టం చేశారు. సింహాచలం పరిసర ప్రాంత్రాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.ఇక భక్తుల కోసం పెద్ద సంఖ్యలో బస్సులను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చందనోత్సవం సందర్భంగా సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా.. వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో దేవస్థానం ఉన్నతాధికారులు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఐదుగురు మంత్రుల బృందం ఈ చందనోత్సవం ఏర్పాట్లుపై సమీక్షించారని మంత్రి అనిత గుర్తు చేశారు. ఈ ఏడాది స్వామి వారి చందనోత్సవానికి సుమారు రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఎన్డియే ప్రభుత్వంలో ఇటీవల వివిధ ఆలయాల్లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. అంతకు ముందు ఇక స్వామి వారిని దర్శించుకొనేందుకు సింహాచలం దేవాలయానికి వచ్చిన హోం మంత్రి వంగలపూడి అనితకు ఆలయ మర్యాదలతో అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం చేశారు. తదానంతరం మంత్రి అనితకు స్వామి వారి చిత్ర పటాన్ని, ప్రసాదాన్ని ఆమెకు ఆలయ అధికారులు అందజేశారు. ఏప్రిల్ 30వ తేదీన సింహాచలంలో అప్పన్న చందనోత్సవం జరగనుంది. ఏడాది పొడవునా చందనరూపుడై ఉండే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆ ఒక్కరోజే భక్తులకు నిజరూప దర్శనమిస్తారు. అందుకోసం రాష్ట్రం నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి సైతం భారీగా భక్తులు తరలివస్తారు.ఈ నేపథ్యంలో ఏర్పాట్లను హోం మంత్రి అనిత సమీక్షించారు.

## ఉగ్రదాడి కారకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు'- ప్రధాని మోదీ వార్నింగ్?

మొదటి పేజీ తరువాయి



తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉగ్రదాడి తనను ఎంతగానో కలచివేసిందని, ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ, ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి బాధితులకు భరోసా ఇచ్చారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ, ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని, ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. "పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల నిరాశను, వారి పిరికితనాన్ని చాటుతోంది. ఇలాంటి సమయంలో కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనటం, పాఠశాలలు, కళాశాలల్లో చైతన్యం, నిర్మాణ పనుల్లో వేగం, ప్రజాస్వామ్యం బలోపేతం, పర్యాటకుల సంఖ్య రికార్డ్ స్థాయిలో పెరగటం, ప్రజల ఆదాయం పెరగటం, యువతకు నూతన అవకాశాలు పెరగటం దేశం, జమ్ముకశ్మీర్ శత్రువులకు మింగుడు పడలేదు. ఉగ్రవాదులు, వారిని వెనకుండి నడిపించేవారు కశ్మీర్ మళ్లీ నాశనం కావాలనుకున్నారు. అందుకే ఇంతపెద్ద కుట్ర పన్నారు. బాధిత కుటుంబాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. వారికి న్యాయం లభిస్తుంది. న్యాయం లభించి తీరుతుంది. ఉగ్రదాడి చేసినవారికి, అందుకు కుట్ర చేసిన వారికి గట్టిగా బదులిస్తాం."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఉగ్రవాదంపై పోరాటం, దేశ ప్రజల ఐక్యత, 140కోట్ల మంది ప్రజల సంఘీభావం దేశానికి అతిపెద్ద బలమన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# బీఆర్ఎస్ రజతోత్సవం.. తెలంగాణకు గర్వకారణం




బీఆర్ఎస్ రజతోత్సవం ఒక పార్టీ 25 ఏండ్ల ప్రస్థానం మాత్రమే కాదు. ఇదొక ఉద్యమ స్వప్నం.. ఒక రాష్ట్ర ఆకాంక్ష, లక్షలాది ప్రజల కలల ఫలితం. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచేందుకు బీఆర్ఎస్ చేసిన పోరు, ఉద్యమ రథసారథి కేసీఆర్ పోరాటపటిమ, తెలంగాణ కోసం ఆయన ప్రదర్శించిన తెగువ, తెలంగాణ సాధన, ఆ తర్వాత స్వరాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింపజేసిన తీరు, ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పు తదితర అంశాల గురించి ఈ చరిత్రాత్మక సందర్భంలో విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలంగాణ ఏర్పాటును కలలో కూడా ఊహించలేని పరిస్థితుల్లో 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించారు. స్వరాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసేందుకు కేసీఆర్ కఠోర దీక్ష చేశారు. పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్నారు. ఆటుపోట్లు ఎదురైనా ఉద్యమ కెరటమై ఎగిసెగిసి మీదికి దూకారే తప్ప, వెనకడుగు వేయలేదు. కేసీఆర్ దీక్షాదక్షతలు, విద్యార్థుల ఆత్మబలిదానాలు కలగలిసి 2014లో మూడున్నర కోట్ల మంది కలలను నిజం చేశారు. తెలంగాణ అవనిపై గులాబీ జెండా ఎగరడం బీఆర్ఎస్, కేసీఆర్ గెలుపు మాత్రమే కాదు, ప్రతి తెలంగాణ బిడ్డ గెలుపు. తెలంగాణ సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమించింది. ప్రగతికి పట్టం కట్టింది. రైతుబంధు, రైతుబీమా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మిషన్ భగీరథ లాంటి అనేక బృహత్తర పథకాలకు కేసీఆర్ అంకురార్పణ చేశారు. కేటీఆర్ కృషితో హైదరాబాద్ ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా మారింది. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ అభివృద్ధి పథంలో నడవడంలో కేటీఆర్ పాత్ర కీలకం. ఆధునిక ఆలోచనలు, ప్రజలతో నేరుగా మమేకమవడం, ప్రజా సమస్యలను పరిష్కారం చూపడంలో పరిణతి, విశాల దృక్పథం.. అన్ని కలగలిసిన సరికొత్త రాజకీయాలకు కేటీఆర్ నాంది పలికారు. హైదరాబాద్ సహా తెలంగాణవ్యాప్తంగా మౌలిక వసతులను కల్పించి, టీఎస్ ఐపాస్ లాంటి వినూత్నమైన విధానాలను తీసుకొచ్చి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించారు. ఐటీ రంగంలో భారీగా పెట్టుబడులు తీసుకొచ్చి, హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కమిట్‌మెంట్, తెలంగాణపై ఆయనకున్న అమితమైన ప్రేమ ఇందుకు ప్రేరణనిచ్చాయి. బీఆర్ఎస్ సౌతాఫ్రికా విభాగం తరఫున తెలంగాణ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దక్కడం నా అదృష్టం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే నాకు ఈ అవకాశం దక్కేది కాదు. ఇది పార్టీ పదవి కాదు, నన్ను నమ్మి కేసీఆర్, కేటీఆర్ నాకు అప్పగించిన బాధ్యత. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడంతో నాకు సౌతాఫ్రికాలో ఎంతో గుర్తింపు వచ్చింది. చాలామంది ప్రముఖులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇదంతా కేసీఆర్ దయవల్లనే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీకి, ముఖ్యంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ రజతోత్సవ సభ ద్వారా గతం పట్ల గర్వంతో పాటు భవిష్యత్తుపై దృఢమైన నమ్మకంతో బీఆర్ఎస్ శ్రేణులు ముందుకుసాగాలి. ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టి, కాంగ్రెస్ పాలనలో అగాథంలోకి పడిపోయిన తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో మనమంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

## మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు..

# ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా..?



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

### షుగర్ పూర్తిగా మాయం..

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

### చర్మ సమస్యలకు..

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

### జుట్టు పెరిగేందుకు..

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# వినాశనబాటలో విశ్వవిద్యాలయాలు

'హార్వర్డ్ విశ్వవిద్యాలయం తన స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వాధీనం చేయబోదు. తన రాజ్యాంగ హక్కులు వదులుకోబోదు... ఏ పార్టీ ప్రభుత్వమైనా సరే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఏమి బోధించాలి, ఏ విద్యార్థులను చేర్చుకోవాలి, ఏ సిబ్బందిని నియమించుకోవాలి, ఏ పరిశోధనలు జరపాలి అనే విషయాలు ఆదేశించజాలదు'... విశ్వవిద్యాలయ వ్యవహారాల నిర్వహణలో పాలకుల జోక్యానికి ప్రతిస్పందిస్తూ ఏ భారతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఇంత నిక్కచ్చిగా మాట్లాడి ఉంటారు? సమాధానం 'ఎవ్వరూ కారు' అని మాత్రమే.ఎఈ కాలమ్ ప్రారంభ మాటలు హార్వర్డ్ విశ్వవిద్యాలయ (అమెరికా సంయుక్త రాష్ట్రాల కంటే పురాతన సంస్థ) అధ్యక్షుడు అలాన్ గార్బర్‌వి. ఈ ధరిత్రిపై తన కంటే శక్తిమంతుడు అయిన వ్యక్తి మరొకడు లేడని విశ్వసిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలను గార్బర్ ధిక్కరించారు. అందుకు ఆగ్రహించిన ట్రంప్ హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి 2.2 బిలియన్ డాలర్ల నిధుల విడుదలను నిలిపివేశారు. అయినప్పటికీ శ్వేత సౌధ ఆసామీ ఆదేశాలను పాటించేందుకు హార్వర్డ్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. గత నెలలో మరో ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం కొలంబియాకు 400మిలియన్ డాలర్లను మంజూరు చేసేందుకు ట్రంప్ నిరాకరించారు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆయన షరతులకు కొలంబియా సమ్మతించింది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వెబ్‌సైట్ ప్రకారం జనవరి 25, 2023 నాటికి భారత్‌లో 1074 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు 460బీ డీమ్డ్ విశ్వవిద్యాలయాలు 128, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు 56, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు 430 వెరసి మొత్తం 1074. స్వాతంత్ర్య సాధనకు చాలా పూర్వమే 1857లో ప్రారంభమైన కలకత్తా, మద్రాస్, బాంబే విశ్వవిద్యాలయాలు కూడా వీటిలో ఉన్నాయి. యూజీసీ గవర్నర్%-%ఛాన్సలర్ మధ్య అభిప్రాయ విభేదాలు కారణంగా మద్రాసు విశ్వవిద్యాలయానికి ఆగస్టు 2023 నుంచి వీసీ నియామకం జరగనేలేదు. పార్లమెంటు చేసిన చట్టాలు, యూజీసీ చట్టం%-%1956ను యూజీసీ అమలుపరుస్తున్న తీరుతెన్నుల పుణ్యమా అని భారతీయ విశ్వవిద్యాలయాలు స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించలేకపోతున్నాయి. యూజీసీ చట్టంలోని 12వ సెక్షన్ ప్రకారం బోధనా ప్రమాణాలను నిర్ణయించడం, పరీక్షలు, పరిశోధనల నిర్వహణకు విశ్వవిద్యాలయాలకు యూజీసీ నిధులు ఇస్తుంది. 1984లో సెక్షన్ 12ఎ ను చేర్చి సెక్షన్ 14ను సవరించడం ద్వారా యూజీసీ అధికారాలను విస్తృతపరిచారు. నిధుల పంపిణీ అధికారాలు ఉన్న కారణంగా యూజీసీ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ప్రతి వ్యవహారంలోను నియమ విరుద్ధంగా జోక్యం చేసుకోవడం అధికమయింది. సదరు నిబంధనలు ఇచ్చిన అధికారాలతో ఒక విశ్వవిద్యాలయం స్వతంత్ర ప్రతి పత్తిని యూజీసీ పూర్తిగా హరించి వేయగలుగుతోంది. యూజీసీపై నియంత్రణ ద్వారా భావజాల పక్షపాతంతో వ్యవహరించే కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకాలు, పాఠ్య ప్రణాళికల రూపకల్పన, పరిశోధనా రంగాలు, పరీక్షల నిర్వహణను పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తోంది. యూజీసీ నిర్దేశిస్తున్న కొన్ని అనుచిత నిబంధనలు: అధ్యాపకులు, ఇతర బోధనా సిబ్బంది విద్యార్హతలు, నియామకాలకు సంబంధించిన నిబంధనలుబీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)బీ నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (నీట్)బీ జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ)బీ కామన్ యూనివర్శిటీ ఎంట్రెన్స్‌బీ ది లెర్నింగ్ అవుట్ కమ్స్ %-%బేస్డ్ ఫ్రేమ్‌వర్క్ (ఎల్‌ఓసీఎఫ్)బీ చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్), నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్). వైస్ ఛాన్సలర్లు 'అవశిష్ట' అధికారాలను ఉపయోగించుకుంటున్న కారణంగా వీసీల ఎంపిక, నియామకం వ్యవహారాలను యూజీసీ తన నియంత్రణలోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నది. నా అభిప్రాయంలో ప్రభుత్వ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల బోధన, బోధనేతర సిబ్బంది, ముఖ్యంగా వీసీల ఎంపిక, నియామకాలలో యూజీసీకి పాత్ర లేదు, ఉండకూడదు. మరి యూజీసీ అటువంటి పాత్ర నిర్వహించేందుకు అనుమతిస్తే అది విశ్వవిద్యాలయాల జాతీయీకరణకు రంగాన్ని సిద్ధం చేయడమే అవుతుంది.

విశ్వవిద్యాలయాపై విస్తృత నియంత్రణ ఉన్నత విద్యారంగంలో పరిస్థితుల మెరుగుదలకు దోహదం చేస్తుందా? ఏ భారతీయ విశ్వవిద్యాలయానికి ప్రపంచ అగ్రగామి 100 విశ్వవిద్యాలయాలలో స్థానం లభించడం లేదు. అత్యున్నత ర్యాంక్ పొందిన భారతీయ ఉన్నత విద్యాసంస్థ బాంబే ఐఐటి. ఈ సంస్థకు లభించిన ర్యాంక్ 118. అక్టోబర్ 21, 2024 నాటికి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టుల సంఖ్య 5182 అని ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించింది. ఐఐటీ గ్రాడ్యుయేట్ల ఉద్యోగ నియామకాలు (ప్లేస్‌మెంట్స్) తగ్గి పోయాయని విద్యాశాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం వెల్లడించింది. 2021%-%22 నుంచి 2023%-%24 సంవత్సరాల మధ్య ఈ నియాకాలు పది శాతానికి పైగా తగ్గి పోయాయి. ఎన్ఐటీ గ్రాడ్యుయేట్ల ప్లేస్‌మెంట్‌లు కూడా 10.77 శాతం మేరకు తగ్గిపోయాయి. భారతీయ విశ్వవిద్యాలయాలలో శిక్షణపొంది నోబెల్ పురస్కారం పొందిన ఒకే ఒక్క భారతీయ శాస్త్రవేత్త సి.వి. రామన్ మాత్రమే. విద్యావిషయక స్వేచ్ఛ కుదించుకుపోతోంది. ఇదొక ఆందోళనకరమైన పరిణామం. అసహన సమూహాలు జేఎన్‌యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, జమియా మిలియా, ఏఎమ్‌యూ, జాదవపూర్, జమ్ము సెంట్రల్ వర్శిటీలతో సహా పలు విశ్వవిద్యాలయాలు (వాటి అధ్యాపకులు, విద్యార్థులు)పై విమర్శానాస్త్రాలను సంధిస్తున్నాయి.

# కత్తులతోనే పొత్తు పొడుపు!




అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది వ్యవధి ఉండగానే తమిళనాడులో ప్రత్యర్థి పార్టీల మధ్య చిట పటలు మొదలైపోయాయి. ఈసారి ఎలాగైనా నిలదొక్కుకుని పార్టీ జెండా రెపరెపలాడించాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉన్నట్టు కనబడుతోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శల జోరుపెంచారు. స్టాలిన్ కూడా అంతే దీటుగా బదులిస్తున్నారు. రెండేళ్ల క్రితం తమను వీడివెళ్లిన అన్నా డీఎంకేతో బీజేపీ చెలిమిని ఖరారు చేసుకుంది. అందుకోసం అమిత్ షా చెన్నై రావటాన్ని చూస్తే రాబోయే పోరులో తమది కీలకమైన పాత్రని ఆ పార్టీ చెప్పదల్చుకున్నట్టు అర్థమవుతుంది. అయితే ఈ సాన్నిహిత్యం ఏమంత సజావుగా లేదని జరుగుతున్న పరిణామాలు చెబుతున్నాయి. కేవలం ఈ చెలిమి కోసం బీజేపీ అన్నామలైని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించి ఆ స్థానంలో నయనార్ నాగేంద్రన్‌ను నియ మించింది. అన్నామలై గత రెండేళ్లుగా డీఎంకే సర్కారుపైకి దూకుడుగా పోతున్నారు. నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆధిపత్య కులాల వోట్లు రాబట్టడంలో, యువతను సమీకరించటంలో ఆయన విజయం సాధించారు. సీట్లయితే రాలేదుగానీ... బీజేపీ వోటు శాతం 11.24 శాతా నికి చేరుకుంది. కానీ ఆ దూకుడు పొత్తు రాజకీయాల్లో చిచ్చు పెడుతుందన్న భయం బీజేపీ అధిష్ఠా నంలో వుంది. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం పళనిస్వామిపై అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. అవి వ్యక్తిగత స్థాయికి వెళ్లి పోయాయి. అందుకే ఎన్నికల వరకూ పొత్తు సజావుగా వుండాలంటే అన్నామలైని తప్పించటమే మంచిదని కేంద్ర నాయకత్వం భావించింది. నాగేంద్రన్ అన్నాడీఎంకే నుంచి వచ్చినవారే. జయ సర్కారులో పళని స్వామి, ఆయనా సహచరులు కూడా. 2016లో జయ మరణం తర్వాత నాగేంద్రన్ బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆ మాటెలావున్నా రెండు పార్టీలకూ ఇది ఇష్టం లేని పొత్తే. కొన్ని సీట్లయినా సాధించుకోగలిగితే ద్రవిడ కోటలో పాగా వేశామన్న అభిప్రాయం కలిగించ వచ్చని బీజేపీ ఆశిస్తోంది. అటు అన్నాడీఎంకే పరిస్థితీ ఏమంత బాగోలేదు. జయ మరణంతో అది అనాథగా మారింది. అంత ర్గత కీచులాటల మధ్య 2021 వరకూ ప్రభుత్వం మనుగడ సాగించినా తర్వాత అది మూడు ముక్క లైంది. పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకెకు అసెంబ్లీ ఎన్నికల్లో 66 స్థానాలొచ్చాయి. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. మొత్తం 39 స్థానాలనూ డీఎంకే కూటమి గెల్చుకుంది. అందుకే అటు బీజేపీకి, ఇటు అన్నాడీఎంకెకు ప్రస్తుత పొత్తు ప్రాణావసరమైంది. సమస్యేమంటే రెండు పార్టీల మధ్యా పొత్తు ఏర్పడినా, అది ఎన్డీయే కూటమిగా ఉంటుందని అమిత్ షా చెప్పినా ఈ చెలిమితో ఇరుపక్షాలూ ఇబ్బంది పడుతున్న వైనం కనబడుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే లేకుండానే తాము 11.24 శాతం వోట్లు రాబట్టుకోగలిగామని బీజేపీ ధీమాగా వుంది. కానీ ఆ పరిస్థితి అన్నాడీఎంకేలో లేదు. అధికారంలో పాలుపంచుకుంటామో, లేదో ఎన్నికల తర్వాతే చెబుతామని షా అంటే... ఎన్నికల్లో పోటీవరకే పొత్తులని పళనిస్వామి ప్రక టించారు. తమిళనాడు రాజకీయ ధోరణులు గమనిస్తే అక్కడ కూటమి ప్రభుత్వాలు ఎప్పుడూ లేవు. పొత్తులున్నా రాష్ట్ర మంత్రివర్గంలో ఏనాడూ జాతీయ పార్టీలకు చోటీయలేదు. ఇప్పుడు కూడా అదే కొనసాగుతుందనుకుంటే తప్ప తమిళ వోటర్లు కనికరించరని పళనిస్వామి, అమిత్ షాలు అనుకుని వుండొచ్చు. అయితే డీఎంకేపై విరుచుకుపడటానికి తగిన ఆయుధాలు లేకపోవటం ఎన్డీయే కూటమికున్న ప్రధాన సమస్య. కాశీకి ప్రత్యేక రైలు నడపటం, కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్, వీణ పెట్టడం ద్రవిడ రాజకీయ ప్రాబల్యంగల తమిళనాడును అంతగా ఆకర్షించినట్టు లేదు. స్టాలిన్ అమ్ములపొదిలో చాలా అస్త్రాలున్నాయి. ముఖ్యంగా ఆయన తమిళుల ఆత్మగౌరవంఅంశాన్ని ముందుకు తెచ్చారు. తమిళులు అనాగరికులని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యా నించటం, అనంతరం క్షమాపణ చెప్పటం ప్రస్తావిస్తున్నారు. బలవంతంగా హిందీ రుద్దాలని చూస్తు న్నారని ఆరోపిస్తున్నారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం నవీన్ పట్నాయక్‌కు సన్నిహి తుడైన తమిళ ఐఏఎస్ అధికారి వీకే పాండ్యన్‌పై బీజేపీ రేపిన దుమారాన్ని గుర్తుచేస్తున్నారు. ఒడిశా ప్రజలపై తమిళు లు పెత్తనం ఎలా చేస్తారని ప్రశ్నించటాన్ని ఎత్తిచూపుతున్నారు. గత పదేళ్లలో తమిళ నాడుకు కేంద్ర నిధులు మూడు రెట్లు పెరిగినా కొందరికి ఏడవటం అలవాటైపోయిందన్న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలనూ ఆయన తనకు అనుకూలంగా మలుచుకున్నారు. తమ వంతు వాటా అడగటం తమ హక్కని, అందుకు ఏడవటం లేదా బానిసత్వం చేయటం చేతకాదని స్టాలిన్ జవాబి చ్చారు. 234 స్థానాలుగల అసెంబ్లీలో గత ఎన్నికల్లో డీఎంకే సొంతంగా 133, మిత్రులతో కలిసి 159 గెల్చుకుంది. 46 శాతం వోట్లు రాబట్టింది. ఇప్పటికైతే తమిళనాట సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు, ఆత్మగౌరవం ప్రధానాంశాలు. గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచటం, సుప్రీంకోర్టు ఆయన్ను మందలించటంతోపాటు వాటిని ఆమోదించినట్టుగా భావించాలని చెప్పటం స్టాలిన్‌కు మరింత శక్తినిచ్చింది. అవినీతి పెరిగిందని, వేలకోట్ల ప్రజాధనాన్ని డీఎంకే నేతలు దోచు కుంటున్నారని, శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని బీజేపీ చేస్తున్న ఆరోపణలు ప్రజల్ని ఎంతవరకూ కదలించగలవో చూడాలి. అంతకన్నా ముందు అసెంబ్లీ ఎన్నికలు జరిగే వచ్చే ఏప్రిల్‌నాటికైనా తమ పొత్తు విషయంలో ఆత్మవిశ్వాసాన్ని కనబర్చటం అవసరమని ఎన్డీయే గుర్తించాలి.

# చల్లటి కబురు!

భానుడు ఉగ్రరూపం దాల్చే ఏప్రిల్ నెలలోనే ప్రాణం కుదుటపడేలా జూన్‌లో ఆగమించే నైరుతి రుతుపవనాల తీరుతెన్నులు చెప్పడం మన వాతావరణ సంస్థలకు అలవాటు. ఈసారి భారతీయ వాతావరణ విభాగం(ఐఎండీ) ప్రకటించినదాన్నిబట్టి సాధారణ వర్షపాతంకన్నా అధికంగానే వానలు పడొచ్చు. అంతేకాదు... వర్షాభావానికి దారితీసి కరువు కాటకాలకు కారణమయ్యే ఎల్ నినో బెడద కూడా ఉండకపోవచ్చని కూడా ఆ విభాగం తెలియజేసింది. అయితే వాతావరణ స్థితి గతులను అంచనా వేసే మరో సంస్థ స్కైమెట్ మాత్రం 'సాధారణ' స్థాయిలోనే రుతుపవనాలుంటాయని చెబుతోంది. ఈ నెల మొదట్లోనే ఇందుకు సంబంధించిన లెక్కలు ప్రకటించి, సాధారణంకన్నా అధికంగా వర్షాలు పడే అవకాశం 30 శాతం మాత్రమే ఉన్నదని తెలిపింది. నైరుతి రుతు పవనాలు సాధారణంగా జూన్ 1న ప్రవేశించి చకచకా విస్తరించుకుంటూపోయి సెప్టెంబర్ మధ్య కల్లా నిష్క్రమిస్తాయి. దేశ జనాభాలో 42.3 శాతం మందికి జీవనాధారమైన వ్యవసాయం పూర్తిగా రుతుపవనాలపై ఆధారపడి వుంటుంది. అది సక్రమంగా వచ్చి వెళ్తే దేశం కళకళలాడుతుంది. మందగమనంతో అడుగులేస్తే, అంతంతమాత్రంగా ముగిసిపోతే అనేక సమస్యలకు దారితీస్తుంది. మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయం వాటా 18.2 శాతం. అయితే 'వాన రాకడ... ప్రాణం పోకడ ఎవరికీ తెలియద'న్న నానుడి మరిచిపోకూడదు. వర్షపాతం బాగుంటుందన్నా, అది అధికంగా ఉండొచ్చని చెప్పినా దేశవ్యాప్తంగా అన్నిచోట్లా అదే మాదిరిగా ఉంటుందని ఆశించలేం. స్థానిక కాలమాన పరిస్థితులనుబట్టి కొన్నిచోట్ల అధిక వర్షపాతం, మరికొన్నిచోట్ల అవసరమైన దానికన్నా తక్కువగావుండొచ్చు. బ్రిటిష్ వ్యంగ్య రచయిత జెరోమ్ కె. జెరోమ్ ఒక సందర్భంలో చెప్పినట్టు వాతావరణం అనేది ప్రభుత్వం వంటిది. అదెప్పుడూ చెడ్డగానే ఉంటుంది! ఎక్కడో భూమధ్య రేఖకు ఆనుకునివున్న పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడివున్న వర్తమాన వాతావరణ పరిస్థితులు మన రుతుపవనాలను నిర్దేశిస్తాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితలంపై, ముఖ్యంగా దక్షిణమెరికా తీర ప్రాంతంవైపు ఉష్ణోగ్రతలు అధికంగావుంటే గాలిలో తేమ శాతం పెరిగి ఎల్ నినో ఏర్పడి రుతుపవనాలు బలహీనపడతాయి. వర్షాలు లేక కరువుకాటకాలు విజృంభిస్తాయి. ఆ ఉష్ణోగ్రతలు తక్కువుంటే లానినా ఏర్పడి కుంభవృష్టికి దారితీసి వరదల బెడదవుంటుంది. ప్రస్తు తానికి అక్కడ తటస్థ పరిస్థితులున్నాయంటున్నారు. ఒక్కోసారి మన హిందూ మహాసముద్రంపై ఆవరించివుండే మేఘాల స్థితిగతులు, ఆ వాతావరణంలోవుండే గాలి తుంపరలు, మనకుండే అటవీ సాంద్రత వంటివి ఎల్ నినోను ప్రభావితం చేస్తాయి. ఈ కారణంవల్లనే పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో ఏర్పడినా ఒక్కోసారి మన రుతుపవనాలు సజావుగా వచ్చివెళ్తాయి. అందుకే ఎల్ నినో గురించి పట్టించుకోవటం, రుతుపవనాలను ముందుగా అంచనా వేయటం అశాస్త్రీయం అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఎల్ నినోను నియంత్రించే ఇతరేతర పరిస్థితులు అనేకం ఉన్నప్పుడు దాని ఆధారంగా వర్షాల గురించి అంచనా వేయటం వృథా ప్రయాస అని వారి భావన. వర్షరుతువులో ఏటా వర్షపాత సగటు(ఎల్‌పీఏ) ఎంతవుంటున్నదో లెక్కేయటం ఐఎండీ పని.



ఆ సగటు దీర్ఘకాలంలో ఎంతవుందో గణించి, దానికన్నా ఎంత ఎక్కువగా లేదా ఎంత తక్కువగా వర్షాలు పడే అవకాశం వుందో తెలియజేస్తారు. ఎల్‌పీఏను 87 సెంటీమీటర్ల వర్షపాతంగా గణించి, ఈసారి వర్షాలు దీన్నిమించి 105 శాతంవరకూ ఉండొచ్చని అంచనా కట్టారు. నిరుడు మొదట్లో 106 శాతం అధిక వర్షపాతం అంచనా వేయగా, అది 108 శాతం వరకూ పోయింది. ఎల్‌పీఏ 96 శాతంకన్నా తక్కువుంటే సాధారణంకన్నా తక్కువ వర్షపాతంగా లెక్కేస్తారు. 96%-%104 మధ్యవుంటే సాధా రణ వర్షపాతంగా, 104%-%110 శాతం మధ్యవుంటే అధిక వర్షపాతంగా పరిగణిస్తారు. ఐఎండీ 105 శాతంవరకూ ఉండొచ్చని అంచనా వేయగా, స్కైమెట్ మాత్రం 103 శాతానికి పరిమితమైంది. మన దేశంలో సాగుకు యోగ్యమైన భూమిలో 60 శాతంవరకూ వర్షాధారమే. కనుక వర్షాలు సమృద్ధిగా పడితేనే మన సాగురంగం బాగుంటుంది. అందరికీ పనులు దొరికి సుఖసంతోషాలతో వుంటారు. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. వర్షపాతం అంచనాలు సక్రమంగావుంటే ఎక్కడ ఎలాంటిపంటలు వేసుకోవచ్చునో, వేటికి అననుకూలతలు ఏర్పడవచ్చునో తెలుస్తుంది. రైతులు నష్టపో కూడదంటే ఇలాంటి అంచనాలు ఎంతో అవసరం. కానీ నిర్దుష్టంగా అంచనాలు చెప్పటం అన్ని వేళలా సాధ్యపడకపోవచ్చు. గతంతో పోలిస్తే వాతావరణ విభాగం అంచనాలు మెరుగ్గా ఉంటు న్నాయి. ఆ రంగంలో పెరిగిన సాంకేతికతలే అందుకు కారణం. వర్షాలు సాధారణంకన్నా ఎక్కువుంటాయని వేసిన అంచనాలు చూసి మురిసిపోలేం. ఎందుకంటే కురిసిన వర్షాన్నంతటినీ ఒడిసిపట్టి తాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చుకునే మౌలిక సదుపాయాలు మనదగ్గరుండాలి. తొలకరినాటికల్లా సాగుపనుల కోసం రైతులకు డబ్బు అందు బాటులో వుండాలి. సకాలంలో నాట్లు పడకపోతే పైరు ఎదుగుదల బాగుండదు. భిన్న దశల్లో ఎరువులూ, పురుగుమందులూ దొరకాలి. అన్నిటికన్నా ముందు విత్తనాల లభ్యత సక్రమంగావుండాలి. కల్తీ విత్తనాల బెడద నిరోధించాలి. వీటికోసం ఎలాంటి ముందస్తు చర్యలు అమలు కావాలో, రైతులకు బ్యాంకుల నుంచి రుణసదుపాయాలెలా కల్పించాలో ప్రభుత్వాలు ఆలోచించాలి. రుతుపవనాలు సక్రమంగా ఉండబోతున్నాయని ఐఎండీ ప్రకటించింది కనుక ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళికలు రూపుదిద్దుకోవాలి.

# హార్వర్డ్ ప్రతిఘటనా స్వరం!

అంతటా ఒక అనిశ్చితి, దాన్ని మించిన సందిగ్ధత అలముకున్నవేళ నిశ్చయంగా, నిర్భయంగా వినబడిన గొంతు ఇప్పుడు అమెరికాలో సర్వత్రా ప్రతిధ్వనిస్తోంది. ఆ గొంతు ప్రపంచంలోనే అత్యుత్తమశ్రేణి విద్యాసంస్థల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయానిది. ఆ విశ్వవిద్యాలయం ఇంతవరకూ లక్షలాది విద్యార్థులకు పాఠం చెప్పివుండొచ్చు. కానీ తనతో ఏకీభవించనివారిని ససేమిరా సహించని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వంటి నేతకు పాఠం నేర్పాలని చూస్తే భారీ మూల్యం చెల్లించాల్సివుంటుంది. అది తెలిసి కూడా హార్వర్డ్ దృఢంగా నిలబడటం ఈ కాలంలో అతి పెద్ద వార్త. పాలస్తీనా అనుకూల ఉద్యమకారుల్ని పట్టించి ఇవ్వాలనీ... వైవిధ్యత, సమానత, సమ్మిళిత (డీఈఐ) విధానాల ద్వారా 'అందరికీ అవకాశాలిచ్చే' పేరిట ప్రతిభపై వివక్ష ప్రదర్శిస్తున్న వైఖరి విడనాడాలనీ ట్రంప్ కొంతకాలంగా హెచ్చరిస్తున్నారు. ఒప్పుకోకుంటే నిధులు ఆపేస్తామని హుకుం జారీచేశారు. దేశంలోని 60 ప్రధాన విశ్వవిద్యాలయాల్లో చాలా భాగం ఆయన ఆదేశాలకు తలొంచాయి. కానీ హార్వర్డ్ నిర్భయంగా నిలబడింది. 'మా వ్యవహారాల్లో మీకేం పన'ని ఎదురు ప్రశ్నించింది. వర్త మాన పరిస్థితుల్లో ఈ చర్య చిన్నదేం కాదు. మొన్న జనవరిలో అధికార పగ్గాలు చేపట్టింది మొదలు ట్రంప్ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కోర్టులనే ధిక్కరిస్తున్నారు. అక్రమ వలసదారుగా పౌర బడి, ఒక పౌరుడిని ఎల్‌సాల్వెడార్ జైలుకు పంపిన వ్యవహారమే ఇందుకు ఉదాహరణ. పౌరబద్దా మని ఒప్పుకుంటూనే అతన్ని వెనక్కితేలేమని కోర్టులో ప్రభుత్వం మొండికేసింది. ఆరు నూరైనా తేవాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించగా మౌనమే జవాబైంది. మర్నాడు అమెరికా సందర్శించిన ఎల్‌సాల్వెడార్ అధ్యక్షుడు 'అతన్ని అప్పగించేది లేద'ంటూ సాక్షాత్తూ వైట్‌హౌస్‌లో ప్రకటించారు. విశ్వవిద్యాలయాలు కళాశాలల కన్నా భిన్నమైనవి. అవి ప్రశ్నించడాన్ని ప్రోత్సహిస్తాయి. కొత్త ఆలోచనల్ని స్వాగతిస్తాయి. భిన్న ధోరణులపై పరిశోధనకు అవకాశమిస్తాయి. అందుకే అవి జ్ఞానకేంద్రాలు. ఎంతమందికి పట్టాలు పంపిణీ చేశామన్నది కాక, ఎటువంటి విశిష్ట వ్యక్తులను సమాజానికి అందించగలిగామన్నది లెక్కేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధానంతరం



అమెరికా సర్కారు విశ్వ విద్యాలయ పరిశోధనలకూ, సృజనాత్మక ఆవిష్కరణలకూ భారీయెత్తున ఖర్చుచేసింది. ఫలితంగా అపారసంఖ్యలో ఆవిష్కరణలు సాధ్యమయ్యాయి. అనేక కొత్త ఉపకరణాలు అందుబాటులో కొచ్చాయి. చికిత్సకు లొంగని ఎన్నో వ్యాధులు చిత్తగించాయి. ఆయుఃప్రమాణం పెరిగింది. కంప్యూ టర్లు మొదలుకొని రోబోటిక్స్, కృత్రిమ మేధ వరకూ అన్నిటికన్నీ కేవలం ఈ పరిశోధనల పర్యవసానమే. లైబ్రరీలు, లేబొరేటరీలు దాటుకుని పరిశ్రమల్లో పురుడు పోసుకున్న ఉత్పత్తులు ఎన్నెన్నో! వాటివల్ల అసంఖ్యాకంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. పర్యవసానంగా ఇదంతా సమాజ ఆధునికతకు తోడ్పడింది. గత నెలలో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ ఆరోగ్య సంస్థ (ఎన్ఐహెచ్) నిరుడు పరిశోధనలకు వ్యయం చేసిన 3,690 కోట్ల డాలర్ల సొమ్ము 9,450 కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడింది. సరుకుల తయారీ, పంపిణీ, వినియోగం, ఇతర అనుబంధ సర్వీసులు ఈ కార్యకలాపాల్లో భాగం. 4,08,000 ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. కానీ ట్రంప్ సర్కారు దీన్ని అంగీకరించటం లేదు. అవి ఏం చేయాలో, చేయకూడదో నిర్దేశిస్తున్నారు. సాష్టాంగపడమంటున్నారు. అందుకు సిద్ధపడినా కనికరించటంలేదు. పేరుప్రఖ్యాతులున్న కొలంబియా విశ్వవిద్యాలయ దుఃస్థితే అందుకు ఉదాహరణ. ఆ క్యాంపస్‌లో కొంతకాలం క్రితం జరిగిన పాలస్తీనా అనుకూల ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను గుర్తించి, వారి అరెస్టుకు సహకరించాలనటంతో మొదలుపెట్టి ప్రభుత్వం అనేక డిమాండ్లు పెట్టింది. మూడు డజన్లమంది 'ప్రత్యేక అధికారుల'ను తక్షణం నియమించడం అందులో ఒకటి. ఆ ప్రత్యేకాధికారులకు పాలస్తీనా అను కూల విద్యార్థులను గుర్తించి అవసరమైనప్పుడు అరెస్టుచేసే అధికారాలున్నాయి. విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ అధ్యయనాల విభాగాన్ని పర్యవేక్షించే అధిపతిని నియమించాలన్న ప్రభుత్వ తాఖీ దును సైతం ఆమోదించింది. ఆ విభాగం సిలబస్‌ను నిశితంగా పరిశీలించి మార్పులు చేర్పులూ సూచిస్తుంది. ఇన్ని చేసినా ఆ విశ్వవిద్యాలయానికి విడుదల చేయాల్సిన 40 కోట్ల డాలర్ల నిధులనూ నిలిపివేసింది. విశ్వవిద్యాలయ తాత్కాలిక అధ్యక్షురాలు కత్రినా ఆర్మ్‌స్ట్రాంగ్ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. తాను తీసుకుంటున్న చర్యలను నిరసించిన విశ్వ విద్యాలయ ఆచార్యులకు ఇవి చిన్న చిన్న సర్దుబాట్లు మాత్రమేనని కత్రినా వివరించారు. అయినా నిధుల విడుదల జాడ లేకపోవటంతో కొలంబియా యాజమాన్యం ఆమెకు ఉద్వాసన పలికింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం సంగతికే వస్తే, తిరుగుబాటుకు తక్షణ మూల్యం 220 కోట్ల డాలర్ల గ్రాంటు, 6 కోట్ల డాలర్ల కాంట్రాక్టులు నిలిచిపోవటం. ఇవిగాక పన్ను మినహాయింపులు కూడా ఆపేస్తామని సర్కారు బెదిరిస్తోంది. నిజానికి మొదటే ప్రధాన యూనివర్సిటీలన్నీ ప్రభుత్వ బెదిరింపులను ముక్తకంఠంతో నిరసించాల్సింది. కానీ ఇప్పటికి కూడా ఎవరికి వారు ట్రంప్ కంట్లో పడకుంటే చాలన్నట్టు ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికీ చాలా సంస్థలు గోడమీది పిల్లివాటంగా ఉంటున్నాయి.

## అక్రమంగా తొలగించిన వివో ఏ లను

# విధుల్లోకి తీసుకోవాలి..... సిఐటియు

### వెలుగు కార్యాలయానికి తాళం వేసిన సిఐటియు నాయకులు




నంద్యాల జిల్లా బేతంచర్ల : బేతంచర్ల మండలంలో అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల నాయకులు ఎన్ వెంకట రమణ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలుగు కార్యాలయంలోకి ప్రవేశించి ఏపిఎం పై నినాదాలు చేశారు. వెలుగు సిబ్బంది కార్యాలయం అధికారులను బయటకు పంపించి వెలుగు కార్యాలయం కు తాళం వేసి నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా వివో ఏ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు,మధు శేఖర్ లు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న వివోఏలను గ్రామ ఐక్య సంఘాలలో ఎలాంటి తీర్మానాలు లేకుండా, గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల సమైక్యల తీర్మానం చేసి ఎ పి యం అక్రమంగా తొలగించడం చాలా దారుణం అన్నారు. వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏపీఎం నిబంధనలకు విరుద్ధంగా వివో ఏ లను తొలగించడం ఎంత వరకు సమాజమని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఉన్న నిర్బంధాలు ఉండవని సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఓటు వేస్తే చిరుద్యోగులు అయినా వివో ఏ లను తొలగించడం అన్యాయమని వారు అన్నారు. తొలగింపుల్లో, నియామకాల్లో ఏపీఎం, సీసీలు ఎటువంటి జోక్యం తగదని గ్రామైక్య సంఘాల అభిప్రాయం మేరకే ఇవి జరగాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఎవరిని కొనసాగించే పరిస్థితి లేదన్నారు. హైకోర్టు తీర్పును కూడా అమలు చేయని పరిస్థితి మండలంలో ఉందన్నారు. తక్షణమే తొలగించిన వివోలను వెంటనే విధులకు తీసుకోవాలని లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూర్చోడానికైనా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు మరియు గ్రామ ఐక్య సంఘాల లీడర్లు, సభ్యులు, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర 'దిశ' కమిటీ సభ్యుడు



కర్నూలు : నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబును రాష్ట్ర అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక 'దిశ' కమిటీ సభ్యులు పేరపోగు చిన్న పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో కలిసి, శాలువా కప్పి సత్కరించారు. ఇటీవల దిశ కమిటి సభ్యులుగా నియమించిన పవన్‌ను కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి :అవాజ్




నంద్యాల జిల్లా డోన్ : ఏప్రిల్ 15:- డోన్ పట్టణంలోని అవాజ్ కార్యాలయంలో, బీరువాల సలాం అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్య దర్శులు జలదుర్గం రసూల్, యస్.ఏ చిన్న రహిమాన్ , డి. అక్బర్ బాష మాట్లాడుతూ, బి.జేపీ ఎన్డీయే ప్రభుత్వాలు, ఏప్రిల్ 5 వతేదీన అర్ధరాత్రి వక్ఫ్ సవరణ చట్టము తీసుకొని వచ్చారని దానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ చట్టాన్ని, రద్దు చేయాలని, సుప్రీంకోర్టు కు కొన్ని రాజకీయ పార్టీలు, ముస్లిం పర్సనల్ లా బోర్డు, మరియు, ప్రజా సంఘాలు, సుప్రీకోర్టుకు ఆశ్రయించడం జరిగిందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, ప్రపంచానికి చాటిన ప్రజలమధ్య, హలాల్, పేరుతో, హిజాబ్ పేరుతో, ఆహారం పేరుతో, ట్రిపుల్ తలాక్ పేరుతో, ముస్లిం మైనారిటీల పై భౌతిక దాడులు చేస్తుంటే, వాటిని ఖండించకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం సరైనది కాదన్నారు. నరేంద్ర మోడీ ముస్లింలకు న్యాయ చేస్తామని మాయ మాటలు చెబుతున్నారు. ఈ చట్టం ముస్లింలకు నష్టమే తప్ప లాభం లేదు.భారత దేశం లో అధిక భూములు ఉన్న సంస్థలు మూడు ఉన్నవి. మిలిటరీ భూములు, రైల్వే రంగం, వక్ఫ్ బోర్డు, భూములు ఉన్నాయని, వక్ఫ్ ఆస్తులపై, నరేంద్రమోదీ గారి కన్ను పడిందని, ఈఆస్తులను కార్పొరేట్ సంస్థలను కట్టబెట్టుకు, మోడీ ప్రభుత్వం సిద్ధమైనదని, ముస్లింల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని అవాజ్ నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ బాష, నూరు బాష, మహబూబ్, ఆయేషా, ఖాజా, రఫీ, హుస్సేన్ పాల్గొన్నారు

## మంగళగిరి ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



నంద్యాల జిల్లా డోన్ :అమరావతి మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావేదిక" కార్యక్రమంలో లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తో పాటు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర , కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్ లి ప్రజావేదిక కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు వారి నుండి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు.



## ధర్మవరంలో బీజేపీలోకి పలువురి చేరిక.

### అరచేతితో సూర్యుడిని ఆపలేరు బీజేపీలోకి చేరికల ఆపలేరు.

### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలంలోని చిన్నూరు బత్తలపల్లి గ్రామానికి చెందిన గడుపుటి నాగభూషణం గారి ఆధ్వర్యంలో, ధర్మపురి మాజీ సర్పంచ్ వెంకటరాముడు మరియు మాజీ సర్పంచ్ పులమరాజుల వారి అనుచరులతో కలిసి మంగళవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారు పార్టీ కండువా కప్పి గౌరవంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి బలమైన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ అభివృద్ధి చూసి ఆకర్షితులైన గడుపుటి నాగభూషణం, వెంకటరాముడు, పులమరాజులు గారు తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరడం ఎంతో హర్షకరం అని తెలిపారు. అలాగే, అరచేతితో సూర్యుడిని ఆపలేని విధంగా, బీజేపీలోకి ప్రజలు వేలం వేలుగా చేరడాన్ని ఎవరూ ఆపలేరు అని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలిపారు. పార్టీలో పార్టీలో ఈ విధమైన చేరికలతో ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం కానుందని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, రూరల్ మాజీ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, నేలకోట రామ్మోహన్, మైనార్టీ నాయకులు నబి రసూల్, బోయ చిన్న లింగమయ్య, బోయ గంగాధర్, పోతుకుంట రాజు, ఏకిల లక్ష్మీనారాయణ కార్యకర్తలుపాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

### అభివృద్ధి పనులపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు






శ్రీకాకుళం : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, పరిపాలనాపరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ పరిపాలన, తాగునీటి సరఫరా, ఐసీడీఎస్, గ్రామ సచివాలయాల పనితీరు వంటి కీలక అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు తమ మండల కేంద్రాల్లో, జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్ కార్యాలయంలో పాల్గొన్నారు. సమావేశంలో భూ పరిపాలన, సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమం, పట్టణ ప్రాధికార సంస్థలు, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామ సచివాలయ వ్యవస్థ, ఆంధ్ర ప్రదేశ్ సేవా, మీ సేవా వంటి శాఖల పనితీరు సమీక్షించారు. భూ పరిపాలన అంశాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిశీలనను ప్రామాణికంగా డివిజన్ల స్థాయిలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణల క్రమబద్ధీకరణ, గృహ స్థలాల పునఃపరిశీలన, ప్రాథమిక గ్రామాల పునఃసర్వే, ప్రభుత్వ భూముల వివరాలు, నీటి పన్ను వసూళ్లపై సమీక్ష కొనసాగింది. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ప్రణాళికాధికారి, గ్రామీణ నీటిపారుదల అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలన్నారు. పల్లె పండుగ నేపథ్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో మెటీరియల్ కాంపోనెంట్ వినియోగాన్ని గ్రామ స్థాయి ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్ల వద్దే పర్యవేక్షించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య గృహ పథకంలో బ్యాంకులు, కాంట్రాక్టర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర శిశు అభివృద్ధి కేంద్రాల్లో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను కోరారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉద్యోగుల హాజరు, సర్వేలు ముఖ్యమని తెలియజేశారు. పరిశుభ్రతపై, ప్రత్యేకించి ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రమేయం ఉన్న కమిటీల పనితీరు పర్యవేక్షించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులు, పరిష్కరించిన ఫిర్యాదుల పరిశీలన, ఆంధ్ర ప్రదేశ్ సేవా, మీ సేవా దరఖాస్తులపై సమగ్ర సమీక్ష జరిగింది. సమీక్షకు ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, డిపీవో భారతి సౌజన్య, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డ్వామా పీడీ సుధాకర్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, హౌసింగ్ పీడీ నగేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు,

## పార్నపల్లిడ్యాంలో 520 మంది మత్స్యకార కుటుంబాలు

# చేపల పట్టే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు

**మత్స్యకార కుటుంబాలకు డబ్బులు డిమాండ్ చేస్తున్న ఆర్వేటి ఆనంద్**

**కులాలు,మతాలు పేరుతో రెచ్చగొట్టడం మంచి సంస్కృతి కాదు**

**ఇక ఆర్వేటి ఆనంద్ దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోము**

**పార్లపల్లి డ్యాం మత్స్యకారుల సంఘం నేతలు**

**నిన్నటి ఆరోపణలను తీవ్రస్థాయిలో ఖండించిన ధర్మవరం నియోజకవర్గకురుబ సంఘం నేతలు**



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలంలో ఆర్వేటి ఆనంద్ మత్స్యకార కుటుంబాలపై చేస్తున్న దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తక్షణమే మత్స్యకార కుటుంబాలకు ఆర్వేటి ఆనంద్ క్షమాపణ చెప్పాలని కురుబ సంఘం నేతలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిన్నటి రోజున భారతీయ జనతా పార్టీ నాయకులు కులాలు మతాల పేరుతో ప్రెస్ మీట్ లు పెట్టడం మంచి పద్ధతి కాదని అక్కడ జరిగిన వాస్తవాలను వెళ్లి మత్స్యకార కుటుంబాలను అడగాలని కురుబ సంఘం నేతలు సూచించార ఆర్వేట్ ఆనంద్ అనే వ్యక్తి తన అహంకారంతో దాదాపు 30 సంవత్సరములుగా పార్నపల్లి డ్యాం లో మత్స్య కార వృత్తిపై జీవిస్తున్న 520 కుటుంబాలపై దౌర్జన్యం చేస్తూ బిజెపి పెద్దల పేర్లు చెప్పుకొని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,వాటిని ఎదుర్కొన్నందుకే కులాలు మతాల పేరిట ఆజ్యం పోస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్వేటి ఆనంద్ దౌర్జన్యాలను ఒప్పుకునే ప్రసక్తే లేదని కురుబ సంఘం నేతలు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బీసీలకు అండగా ఉండే పార్టీనేనని అయితే దౌర్జన్యాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు

**మత్స్యకార కుటుంబాలపై దౌర్జన్యం చేయాలని చూస్తే సహించబోము**

అదేవిధంగా మత్స్యకార వృత్తిలో ఉన్న మేము ఆర్వేటి ఆనంద్ కు ఒక్క నయా పైసా కూడా ఇచ్చే ప్రసక్తేలేదని ఇది 520 మంది మత్స్యకార కుటుంబాలకు చెందిన ఆస్తిని దీనిలో ఏఒక్క నాయకునికి సంబంధం లేదని మత్స్యకార సంఘం నేతలు అన్నారు. మొదటిగా ఆర్వేటి ఆనంద్ మత్స్యకార కుటుంబాల వద్దకు వచ్చి కొంతమంది బిజెపి నేతల పేర్లు చెప్పి వారిని కలిసేంతవరకు ఇక్కడ చేపలు పట్టరాదని అల్టిమేటంజారీ చేయడం జరిగిందని దాన్ని తిప్పి కొట్టినందుకే తాడిమర్రి మండల తెదేపా కన్వీనర్ కూచిరాముపై లేనిపోని అభాండాలు వేస్తున్నారని అసలు ఈ విషయంలో అతను జోక్యం చేసుకోలేదని మత్స్యకార కుటుంబాలకు అండగా నిలబడినందుకే కూచి రాముపై అగ్రవర్ణాల దౌర్జన్యం అనడం నీతి బాహ్యమైన మాటలని వీటిని మత్స్యకార కుటుంబాలు తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని వారు అన్నారు ఏది ఏమైనా ఆర్వేటి ఆనంద్ దౌర్జన్యాలనుపూర్తిస్థాయిలో అడ్డుకుంటామని మత్స్యకార కార్యక్రమంలో మేస్త్రీ చాంద్ బాషా,చికెన్ షాపు అబ్దుల్లా,మహబూబ్ బాషా,వెల్డింగ్ షాపు షాషా,ఈద్గా కమిటి ప్రచార,సమాచారా ప్రతినిధి బాబాఫక్రోద్దిన్,త్యాగి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో మే 14న ప్రారంభమయ్యే అయ్యప్ప స్వామి దేవాలయం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మే 14వ తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న అయ్యప్ప స్వామి దేవాలయ మహోత్సవాన్ని పురస్కరించుకొని, ఆలయం పరిసర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులు కృషి ప్రారంభించారు. ఈ రోజు ఉదయం ఆలయ కమిటీ సభ్యులు శ్రీ బి.వి. ప్రకాష్ గారు, పి.జె. విజయ్ కుమార్ (గురు స్వామి) కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారిని కలిసి వివిధ అభివృద్ధి అంశాలపై విజ్ఞప్తి చేశారు. ఆలయానికి వెళ్లే రహదారి మరమ్మత్తు, వీధిదీపాల నిర్వహణ, కాలువల శుభ్రత, అదనపు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు వంటి అంశాలపై తక్షణమే స్పందించిన హరీష్ బాబు , మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి స్వయంగా ఆలయ ప్రాంగణాన్ని సందర్శించారు. ఆలయం అభివృద్ధి పనులు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లను సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించే దిశగా మున్సిపల్, విద్యుత్, పోలీస్, ఆరోగ్యశాఖల మధ్య సమన్వయంతో ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు. మే 14న అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని అంచనా వేయబడింది. అందుకు అనుగుణంగా అన్ని విభాగాల్లో పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

## గర్భిణీలకు అన్నదానం చేసిన ముస్లిం మైనారిటీ సోదరులు



సోమందే పల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళవారం వివిధ ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణి స్త్రీలకు నెలలో మూడు మంగళవారాలు అన్నదానం చేస్తున్నారు. ఈ



కార్యక్రమంలో పలువురు అన్నదాతలు,ఇందులో భాగంగా ప్రతి నెల మూడవ మంగళవారం సోమందేపల్లికి చెందిన ముస్లీం మైనారిటీ సోదరులు గత నెలలో,రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మంగళవారం గర్భిణీలకు, ప్రభుత్వ వైద్యులు ఓంకార్,సిహెచ్ ఓ రవీంద్ర సమక్షంలో,జామీయా మసీదు కార్యదర్శులు అక్రమ్ బాషా,యూడి కుళ్ళాయప్ప,అన్సర్ బాషా,హాజీ అక్బర్,వాజిద్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. గర్భవతిగా ఉన్న ప్రతి అమ్మకు కడుపు నిండా అన్నం పెట్టి,రాబోయే తరం ను బలవంతులుగా చేయడమే తమ లక్ష్యమని ముస్లిం సోదరులు అన్నారు.ఈ

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో ప్రతిభ కనపరిచిన డోన్ విద్యార్థులు జోనాథన్, సూసన్ గ్రేస్



నంద్యాల జిల్లా డోన్ : గిన్నిస్ వరల్డ్ రికార్డులో డోన్ పట్టణ నివాసి కొండెపోగు ఇసాక్ మరియు ఎస్తేరు రాణి ల కుమారుడు కొండేపోగు జోనాథన్ 14 సం.లు సాన్జో పాఠశాలలో తొమ్మిదవ తరగతి మరియు కొండేపోగు సూసన్ గ్రేస్ 11 సం. లు పట్టణంలోని సాంజో పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నారు. హలేల్ మ్యూజిక్ స్కూల్ విజయవాడ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో డిసెంబర్ 1 2024 లో కీబోర్డ్ వాయిస్తూ ఇంస్టాగ్రామ్ లో 1046 మంది అప్లోడ్ చేస్తూ రికార్డ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఎవ్వరు ఇలాంటి రికార్డ్ చేయలేదు. దీన్ని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వారు గుర్తించడం జరిగింది. అందుకుగాను ఏప్రిల్ 14 2025 న హైదరాబాదులో గిన్నిస్ రికార్డ్ వారు పాల్గొన్న విద్యార్థులందరికీ అగస్టిన్ దండింగి వేణుగోపాల్ గారి చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెడల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రదర్ అనిల్ కుమార్ , సుజాత రాయ్, ఆనంద్ రాజేంద్రన్ , ముఖ్య అతిథులుగా విచ్చేసినారు.

## జూనియర్ రెడ్ క్రాస్ విభాగం ఏర్పాటు ప్రథమ చికిత్స పై అవగాహన






శ్రీకాకుళం : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీకాకుళం జిల్లా శాఖ వారు, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు స్థానిక సెయింట్ జోసెఫ్




హై స్కూల్ లో జూనియర్ రెడ్ క్రాస్ విభాగం ప్రారంభించి మరియు జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ కు ప్రథమ చికిత్స పై మరియు సిపిఆర్ పై తన కార్యక్రమం చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, పి.జగన్మోహన్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ప్రభావతి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. జూనియర్ రెడ్ క్రాస్ ద్వారా చేయవలసిన కార్యక్రమాల మరియు ఆవశ్యకత, అలాగే ప్రథమ చికిత్సలో ఉన్న సిపిఆర్, రికవరీ, యాంటీషాక్, ఎలక్ట్రికల్ షాక్, స్నేక్ బైట్ హార్ట్ ఎటాక్ తదితర అంశాల్లో ప్రథమ చికిత్స చేసి ఎలా బ్రతికించాలో జిల్లా రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ గౌలివి రమణ శిక్షణ విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్

# న్యూక్లియస్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు.

## అధ్యాపకులకు,తల్లిదండ్రులకు రుణపడి ఉంటాము.

## విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించాలి.

## న్యూక్లియస్ కళాశాల వద్ద సంబరాలు.



NUCLEUS JUNIOR COLLEGES

PADMAVATHI NAGAR & SARASWATHI NAGAR, NANDYAL

SR.MPC

| S.NO | HALL TICKET | NAME | MARKS |
|---|---|---|---|
| 1 | 2522213122 | S.ANISA TABASSUM | 987/1000 |
| 2 | 2522212012 | S.NEELIMA | 984/1000 |
| 3 | 2522211428 | S.MAHAMMAD ARIF | 983/1000 |
| 4 | 2522214359 | N.YASHASWINI | 983/1000 |
| 5 | 2522214231 | P.ANJALI | 982/1000 |
| 6 | 2522214886 | B.SRIDEVI | 982/1000 |
| 7 | 2522210967 | Y.V.PABISTA REDDY | 981/1000 |

SR.BIPC

| S.NO | HALL TICKET | NAME | MARKS |
|---|---|---|---|
| 1 | 2522214913 | M.MOUNIKA | 983/1000 |
| 2 | 2522214207 | S.BHAVYA SREE | 982/1000 |
| 3 | 2522211237 | S.PRANAY KUMAR | 977/1000 |
| 4 | 2522214218 | C.SUNANDITHA | 977/100 |
| 5 | 2522211307 | J.V MADHU SREE | 977/1000 |
| 6 | 2522212748 | S.MAHEEN | 971/1000 |

SR.CEC

| S.NO | HALL TICKET | NAME | MARKS |
|---|---|---|---|
| 1 | 2522211402 | S.SADIYA SULTANA | 967/1000 |
| 2 | 2522214680 | S.KARISHMA | 955/1000 |

నంద్యాల : నంద్యాల పద్మావతీ నగర్ లోని న్యూక్లియస్ కళాశాలలో ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం జె.ఈ.ఈ., ఐ.పి.ఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవరెడ్డి,ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఏటా న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ కళాశాలకు మంచిపేరు తెస్తున్నారని అన్నారు.విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇష్టపడి మంచి చదువులు చదివితే కళాశాలకు,దేశానికి,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని అన్నారు.విద్యార్థులు కు ప్లాట్ ఫామ్ ఇంటర్ మీడియట్ అన్నారు.ఇక్కడినుంచి విద్యార్థులు తమకు ఇష్టమైన డిగ్రీ కానీ ,బి టెక్,కోర్సులలో ఇష్టమైన బ్రాంచ్ లు ఎన్నుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాపై నమ్మకం పెట్టుకొని చూపించినందుకు మంచి విద్యతోపాటు మంచి ర్యాంకులు సాధించేందుకు మా వంతు కృషి చేశామని అన్నారు.న్యూక్లియస్ కళాశాలను ఆదరిస్తున్న నంద్యాల ప్రజలకు పేరు,పేరు న కృతజ్ఞతలు తెలిపారు.ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలువడడంతో కళాశాల ఆవరణలో టపాకాయలు పేల్చి,విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది.మంచి అధ్యాపకులు,క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చని న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు నిరూపించారు.

# జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవ ఉచిత వైద్య శిబిరం

## సాయి బాలాజీ నర్సింగ్ హోమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణ

## వైద్య సేవలు అందించిన ప్రముఖ నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి




నంద్యాల. : శనివారం జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ సహకారంతో స్థానిక డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హోమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్, సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ హరినాథ రెడ్డి, యశోద ఆసుపత్రి నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి జ్యోతి



ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంధ్యాలలో పలువురు వైద్యులు వివిధ సందర్భాలు పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు, వృద్ధాశ్రమాలలో ఉన్న వృద్ధులకు, దేశ రక్షణలో సైన్యం,వాయుసేన, నేవీలలో పనిచేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఐఎంఏ తరపున నంద్యాల పట్టణ వైద్యులు ఉచిత ఓపిడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ మూర్ఛ లక్షణాలు కనిపించినప్పుడు సరైన పరీక్షలు చేయించుకుని వ్యాధి స్థాయిని నిర్ధారించి సరైన మందులు క్రమం తప్పకుండా వేసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధి నుండి వచ్చే సమస్యలను.నివారించవచ్చున్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామని అన్నారు. డాక్టర్ వెంకటస్వామి దాదాపు 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెదడు గ్రాఫ్ పరీక్షను(ఈ ఈ జి) ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.ఈ వైద్య శిబిరం నిర్వహణలో బాలజీ నర్సింగ్ హోమ్ సిబ్బంది మధు, ఖాదర్, యశోద ఆసుపత్రి బాబయ్య పాల్గొన్నారు.

# ఆదోని ఎమ్మెల్యే పార్ధసారధి పై విరుచుకు పడ్డ - జిలా వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు పి.రాజు



రాయలసీమ న్యూస్ దేవనకొండ ఆలూరు: : కర్నూల్ లో డిఆర్ సి సమావేశం లో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి నియోజకవర్గం లో త్రాగు, సాగు నీటి సమస్యపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లాకలెక్టర్ కు వివరిస్తుంటే మధ్యలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి దూరి మైకు తీసుకొని ఇష్ట ను సరంగా అధికార, అహంకారం తో మా నాయకుని గురించి మాట్లాడితే ఎవరు కూడా చూస్తూ ఊరుకోమని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందనీ వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పి.రాజు హెచ్చరించారు..శనివారం పత్రిక ప్రకటనలు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలో ఆదోని నియోజకవర్గ ప్రజాలు తగిన గుణ పాఠం చెపుతారు అన్నారు. ఎమ్మెల్యేగా ఉండి వీధిలోరౌడీల్లా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, : ఈ నెల 14 తేదీ రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు దినమైన సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యానికి పట్టం కట్టినది శ్రీమద్రామాయణం

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

కర్నూలు :- ప్రజల అభిమతం మేరకే దశరధుడు శ్రీరాముడిని రాజుగా ప్రకటించాడని, అలాగే సగర చక్రవర్తి కుమారుడైన అసమంజుడు రాజు కావడాన్ని ప్రజలు అంగీకరించని పక్షంలో ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి తండ్రి సగరుడు తన కుమారుడిని రాజ్యం నుండే వేలి వేశాడని, ప్రజాస్వామ్యం యొక్క విలువలను చాటిన సద్గ్రంథం శ్రీమద్రామాయణం అని, యుగాలు మారినా తరాలు మారినా శ్రీమద్రామాయణానికి అంతటి ఆదరణ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం వీరాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లొ గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆలయానికి విచ్చేసి సామూహిక కుంకుమార్చన చేశారు. అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. మహిళలందరు కలిసి సామూహికంగా ఆవు కి గోపూజ చేశారు. శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై భానోజిరావు చేసిన ప్రవచనాలు భగవత్భక్తులను మంత్ర ముగ్దుల్ని చేశాయి. స్థానిక భజన మండలి వారి భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు చంద్రశేఖర్, పురోహితుడు యంబాయి పవనయ్య, పూజారి తిరుమలేశ్వర రెడ్డి, భజన మండలి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుంకన్న, శ్రీనివాసులు రెడ్డి, హనుమంతు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, చిన్నస్వామి రెడ్డి, రామేశ్వర రెడ్డితో పాటు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ను నిర్వీర్యం చేస్తున్న ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను సస్పెండ్ చేయాలి

## - యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు.




కర్నూలు : : పేద ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేస్తూ మోసం చేస్తూన్న వ్యక్తీ పై విజిలెన్స్ ,ఎసిబి దాడులు చేయ్యలన్నారు.కమీషన్లకు హస్పటల్స్ తో కలసిపోయిన అవినీతి ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ను తోలగించాలి .లేదంటే జిల్లా వ్యాపితంగా దశల వారిగ ఆందోళనలు బిర్లగేట్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో ఆరోగ్యశ్రీ సంబంధించిన హాస్పిటల్స్ నుండి బెడ్ స్ట్రింత్ నూ బట్టి మరియు ఆరోగ్యశ్రీ సక్రమంగా నడవడం లేదంటూ అవినీతికి పాల్పడుతున్నా ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను సస్పెండ్ చేసిన తర్వాత ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రతి నెల ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ఇంటికి వెళ్లి హాస్పటల్ మేనేజ్మెంట్లు డబ్బులు ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా మేము మీకు అందజేస్తామని తెలియజేస్తున్నాం. అలాగే ఆరోగ్యశ్రీ సంబంధించిన పేషెంట్ దగ్గర ఆరోగ్యశ్రీ వైద్యం డబ్బులు కాక హాస్పిటల్ వారు డబ్బులు వసూలు చేస్తు ఆరోగ్యశ్రీని సరైన మార్గంలో అమలు చేయక పోతే కూడా వారికి మద్దతు పలికి కమిషన్ తీసుకొని నిర్వహణ చేసే విషయంలో విఫలమైనారు. కావున తక్షణమే ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో కలిసి వచ్చేటువంటి విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

# అంగరంగ వైభవంగా వీర హనుమాన్ విజయ శోభాయాత్ర....



కర్నూలు : : ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే పరమ పవిత్రమైన "వీర హనుమాన్ విజయ శోభాయాత్ర" లో శ్రీరాముని బంటు, నిజమైన హిందూ కార్యకర్త అయిన హనుమంతుడు జన్మించిన సందర్భంగా నిర్వహించే ఈ "హనుమజ్జయంతి" చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎటు చూసినా దాదాపుగా పదివేలమంది జైశ్రీరామ్... జైశ్రీరామ్... అన్న అన్న నినాదాలు చేసుకుంటూ... ఉరకలెత్తే యువకులు కాషాయం ధ్వజాలు, కండువాలు ధరించి కదం తొక్కారు. కర్నూలు పాత నగరం లలితా పీఠం నుంచి బుధవార పేటలోని ఓం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం వరకు ఈ శోభాయాత్ర కొనసాగింది. ఈరోజు ఇకనుంచి సాయంకాలం 5:00 గం.లకు విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ. మద్దిలేటి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య, ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధ్యక్షులు సందడి మహేశ్వర్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, విశేష సంపర్క విభాగం కన్వీనర్ ప్రతాపరెడ్డి, గౌరవ పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, భా జ పా నాయకులు ఖగ్గోలు హరీష్ బాబు, వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , దండు శేషు యాదవ్ , రాష్ట్ర టోలీ సభ్యులు గోరంట్ల రమణమరియు లలితా పీఠం వ్యవస్థాపకులు సుబ్బిస్వామి " మహా మంగళహారతి" చేసి ఈ" వీర హనుమాన్ విజయ శోభాయాత్ర" ను ప్రారంభించారు. ఈ శోభాయాత్ర పాత నగరం జమ్మి చెట్టు నుండి చిత్తారివీధి కూడలి, ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ మీదుగా పూల బజార్, మించిన బజార్, పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి, మీదుగా కొండారెడ్డి బురుజు , కాంగ్రెస్ కార్యాలయం, కోట్ల కూడలి మీదుగా కిడ్స్ వరల్డ్ నుండి వివేకానంద కూడలి మీదుగా బుధవారపేటలోని ఓం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంనకు చేరినది.ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ విభాగ్ కన్వీనర్ మీనుగ రాజేష్, నీలి నరసింహ, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు,%ణతీ%.



లక్కిరెడ్డి అమరసింహారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, అయోధ్య శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి, వెలగల సాయిరాం బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్, సాయి చామిరాజు, భగీరథ, గుజరాతి సురేష్, హరి, పరశురాం, రాము, కృష్ణ పరమాత్మ, శివకోటి చంద్రశేఖర్, దేవర పోగు రామకృష్ణ, జంపాల నవీన్, కటకం రామకృష్ణ, సంఘ రాంబాబు, కోరుకొండ సంజీవయ్య, సల్కాపురం బాబురావు, ఉపేంద్ర నాయక్, కమలాపురం సునీల్, శివపురం మణికంఠ, శివపురం నాగరాజు, రవీంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించుట

## (భారతీయ జనతా పార్టీ)



ఆత్మకూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, లో జాతీయ కార్యవర్గ సభ్యురాలు, శ్రీమతి మోమిన్ షబానాగారి ఆధ్వర్యంలో బస్తీ చలో కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చెట్లు నాటడం జరిగింది. అనంతరం హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుని, వారి సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, తెలియజేయడం జరిగింది తర్వాత మహిళా కార్మికులకు , ఉచితంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి హాస్పటల్ లోని, సమస్యలు తెలుసుకుని ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగింది. హాస్పిటల్లో ప్రజలకు అందుతున్న 172 రకాల ఆరోగ్య సేవల్లో లోపం లేకుండా చూడాలని ఈ



సందర్భంగా హాస్పటల్ సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆత్మకూర్ రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు, వెంకటరామిరెడ్డి, రవీంద్రారెడ్డి, నూర్, మహేష్, వార్డు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు.. అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

## అంగన్ వాడీ హెల్పర్ లు నియామకం లో ఎమ్మెల్యే ఆదిమూలం

## 8 మంది హెల్పర్లకు ఎమ్మెల్యే చే నియామక పత్రాలు పంపిణీ





కెవిబిపురం : నిచిక్కగా పనిచేసే అధికారులు ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదని.. అలాంటి అధికారుల పక్షాన తాను గట్టిగా నిలబడతానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యవేడు, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 8 మంది అంగన్వాడి హెల్పర్లకు నియామక పత్రాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అంగన్వాడి ఆయా పోస్టులు నియామకం పారదర్శకంగా జరిగిందన్నారు. పోస్టులు పొందిన వారి నుండి ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వద్దని.. తన పేరు చెప్పి డబ్బులు అడిగిన ఇవ్వద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ క్రమంలో అధికారులకు ఎవరైనా ఫోన్ చేసి బెదిరింపులకు పాటుపడితే భయపడద్దని.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే ఉన్నతాధికారులు ద్వారా సమస్యను పరిష్కరిస్తానని.. ఎమ్మెల్యే భరోసా కల్పించారు. తనను ఎన్నికలలో ఓడించాలని కుట్రలు చేసిన వారే తనపై కుయుక్తులు పన్నుతున్నారని.. అయితే ఇలాంటి కుయుక్తులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్ల.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు పెట్టిన టికెట్ బిక్షతో, గౌరవ మంత్రి నారా లోకేష్ తనకు అందించిన సహకారంతో, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. అనంతరం సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 5 మందికి, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ముగ్గురికి మొత్తం 8 మంది హెల్పర్ పోస్టులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. చివరగా పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన నాగరాజ్ కు సమాచార హక్కు చట్టం జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు, పిచ్చాటూరు సీడీపీఓ లు దేవ కుమారి, శోభారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ డి. ఇళంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు, ఎస్.ఎం సురేష్, మల్లిఖార్జున రెడ్డి, వాసు రెడ్డి, కేవీబీ పురం మండల మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం అయ్యప్ప జనార్ధన్ ప్రొఫెసర్ రమేష్ డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయకేతనం



P SRAVANI-2ND YEAR MPC
MARKS : 948/1000
HT NO: 2519241538

కెవిబిపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా కెవిబిపురం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఫలితాల్లో విజయ డంకా మోగించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం 93 మంది విద్యార్థులకు 74 మంది ఉత్తీర్ణత సాధించినట్లు (80%) తెలిపారు. ఎంపీసీ విద్యార్థుల్లో పి హరిత 425, బైపిసి విద్యార్థుల్లో పి జ్యోత్స్న 419 ఎం ఈ సి లో వి చందన 375 సీసీ లో వి అనుష్క 429 అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో పి శ్రావణి 948, బైపీసీలో వి మనోరంజని 938, ఎం ఇ సి లో ఎస్ అను 774, సి ఈ సి లో టి ఉమా 740 అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఫలితాలు విద్యార్థులు సాధించినట్లు మోడల్ స్కూల్ చైర్మన్ ఏ సురేష్ రెడ్డి సైతం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అధ్యాపకులు వారి వారి విధులు సక్రమంగా నిర్వహించే విధంగా ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ప్రయాస పడుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ లో మంచి ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి రవికుమార్ లు విద్యార్థులను అభినందించారు.

# కే వి బి పురం కేజీబీవీ ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం..!!

## మొదటి సంవత్సరం 94% రెండవ సంవత్సరం 100% ఫలితాలు..!!

## కేజీబీవీ విద్యార్థినులకు విద్యాశాఖ అధికారులు అభినందనలు

కెవిబిపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం ఫలితాలను శనివారం ప్రకటించిన నేపథ్యంలో తిరుపతి జిల్లా కెవిబిపురం మండల కేంద్రంలోని కేజీబీవీ (కస్తూరిబా గాంధీ పాఠశాల) విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. శనివారం కేజీబీవీ ప్రిన్సిపాల్ సుకన్య పత్రికా ప్రకటన చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 34 మంది విద్యార్థులకు 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 94 శాతం మొదటి సంవత్సరంలో వచ్చినట్లు తెలిపారు. టీ. యామిని (417), టి. మేరీషా (404), వి. సుమలత ( 404), ఎన్. సంధ్య (392) మార్కులు సాధించి కస్తూరిబా గాంధీ పాఠశాల కు పేరు తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో 30 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సుకన్య వెల్లడించారు. ఎం. లక్ష్మి(880), బి. దివ్య ( 861), టి. దివ్యశ్రీ (829) మార్కులు సాధించి కేజీబీవీ కి మంచి పేరు తీసుకొచ్చినట్లు ప్రిన్సిపాల్ సుకన్య తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదివే డ్రాప్ అవుట్స్ విద్యార్థినిలు మంచి ఉత్తీర్ణత సాధించడంతో కె వి బి పురం మండలం విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి రవికుమార్ మరియు జి సి డి ఓ అదే విధంగా ప్రిన్సిపాల్ సుకన్య అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లోమెరిసిన విలేకరి కూతురు తేజస్విని.



పీలేరు **రాయలసీమ న్యూస్ ఏప్రిల్ 12** : శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం పరీక్షల పలితాల్లో కలికిరి శ్రీనివాసకళాశాల సీఈసీ విద్యార్థినీరాగిరెడ్డిపల్లి తేజస్విని 500 మార్కులకు గాను 476 మార్కులు సాధించి కలికిరిమండల టాపర్ గా నిలిచింది. తండ్రి నాగరాజు కలికిరి మండల విలేకరిగా పనిచేస్తూ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కలికిరిమండలం సత్యాపురంకు చెందిన రగిరెడ్డిపల్లి నాగరాజు కుమార్తె రగిరెడ్డిపల్లి తేజస్విని. కలికిరి మండల టాపర్ గా రావడంతో కళాశాల మేనేజ్మెంట్, బంధువులు చుట్టుపక్కల గ్రామస్తులు తేజస్విని అభినందిస్తున్నారు.

# ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర్ణత

అమరావతి, : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. రెండో సంవత్సరం 83శాతం, మొదటి సంవత్సరం 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలను మంత్రి లోకేశ్ శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. గత పదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే నమోదైంది. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. రెండు సంవత్సరాల్లోనూ బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధించి సత్తా చాటుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో 80శాతం మంది బాలురు, బాలికలు 84శాతం, ప్రథమ సంవత్సరంలో బాలురు 66శాతం, బాలికలు 75శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గ్రూపుల వారీగానూ ఈసారి ఉత్తమ ఫలితాలే వచ్చాయి. జిల్లాల వారీగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. గుంటూరు (91
), ఎన్టీఆర్ (89%) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా తొలి మూడుస్థానాల్లో వరుసగా కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలే ఉండటం విశేషం. ఇక సెకండ్ ఇయర్‌లో 73శాతంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, ఫస్ట్ ఇయర్‌లో 54 శాతంతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానాల్లో నిలిచాయి. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 62శాతం, సెకండ్ ఇయర్‌లో అత్యధికంగా 77శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా అన్ని యాజమాన్యాల కాలేజీల్లోనూ గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది.

### విద్యార్థులకు సీఎం అభినందనలు

ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఉత్తీర్ణతలో అద్భుతమైన మెరుగుదల కనిపించడం ఆనందంగా ఉందన్నారు. తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, కేర్‌టేకర్ సిస్టమ్ వంటి గేమ్ ఛేంజింగ్ సంస్కరణలను విద్యారంగంలో తీసుకురావడం వల్లే విద్యార్థులు అద్భుతాలు ఫలితాలు సాధించారని చంద్రబాబు పేర్కొన్నారు.

### మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. అలాగే అవే తేదీల్లో విద్యార్థులు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు కూడా హాజరుకావచ్చని పేర్కొంది. ఈ నెల 15 నుంచి 22లోగా సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి గడువుగా పేర్కొది. అలాగే ఈ నెల 13 నుంచి 22 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించింది.

### ప్రభుత్వ జూనియర్ కాలేజీల సత్తా

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. గత దశాబ్దకాలంలో ఎన్నడూలేని విధంగా ఉత్తమ గణాంకాలు నమోదయ్యాయి. ఫస్టియర్ పరీక్షలకు 50,314 మంది హాజరవగా 23,799 మంది(47
) పాస్ అయ్యారు. అలాగే రెండో సంవత్సరంలో 39,783 మందికి గాను 27,276 మంది(69%) ఉత్తీర్ణులయ్యారు. 2014 నుంచి పరిశీలిస్తే ప్రభుత్వ కాలేజీలకు ఇవే అత్యుత్తమ గణాంకాలు. 2024లో ఫస్టియర్‌లో కేవలం 38శాతం మంది, సెకండియర్‌లో 58శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదం చేశాయి. ఈ ఏడాది నుంచి ఇంటర్ బోర్డు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేస్తోంది. మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించింది. 217 కాలేజీలకు ప్రిన్సిపాళ్లను నియమించింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ఆధారంగా ఏ,బీ,సీ కేటగిరీలుగా వర్గీకరించి వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ఈ చర్యలతో ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి. ఈ విభాగంలో రెండో సంవత్సరంలో పార్వతీపురం మన్యం (81%), గుంటూరు(76%), అన్నమయ్య (76%)తో టాప్‌లో ఉండగా... విశాఖపట్నం(55%), అనకాపల్లి (61%), బాపట్ల(63%) అట్టడుగున ఉన్నాయి.

### మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభమైంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే జూనియర్ కాలేజీలపై సమీక్షించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు బ్యాగులు, నోట్‌బుక్స్ కూడా ఇచ్చారు. దీంతో అడ్మిషన్లు కూడా పెరిగాయి. 15వేల మంది అదనంగా ప్రభుత్వ కాలేజీల్లో చేరారు. ఉత్తీర్ణత శాతం కూడా పెరిగింది.

### ఫెయిలైనవారు నిరాశ పడొద్దు

ఇంటర్ ఫలితాలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఇంటర్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైనందుకు ఆనందంగా ఉంది. ప్రత్యేకించి ప్రభుత్వ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థల్లో మెరుగుదల కనిపించింది. ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందకండి. దీనిని ఒక అడుగుగా భావించి మరింత కృషి చేసి మరింత బలంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం. ప్రతి విద్యార్థికి శు భాకాంక్షలు' అని లోకేశ్ పేర్కొన్నారు.

### అన్ని సబ్జెక్టుల్లో 98 శాతం.. ఇంగ్లీషులో 5 మార్కులే..!

ఇంటర్ మొదటి సంవత్సరంలో 98 శాతం మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం సంస్కృతం (98), మ్యాథ్స్ 2ఏ (73), మినహా మిగిలిన అన్ని సబ్జెక్టుల్లోనూ 100 శాతం మార్కులొచ్చాయి. కానీ.. సెకండియర్ ఇంగ్లీషులో మాత్రం 5 మార్కులే వచ్చాయి. దీంతో ఆ విద్యార్థిని ఫెయిల్ అయింది. విజయవాడ పటమటకు చెందిన దండే రాజేశ్వరి.. నారాయణ ఏసీఈసీ క్యాంపస్‌లో ఇంటర్ చదివింది. ఫస్టియర్‌లో ఆమెకు 98 శాతం మార్కులు వచ్చాయి. ఇంగ్లీషులో 94 మార్కులు సాధించింది. సంస్కృతంలో 99, గణితం 1(ఎ)లో 75, 1(బీ)లో 75, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 58 మార్కులు సాధించింది. కానీ.. సెకండియర్‌లో సంస్కృతంలో 98, గణితం 2(ఎ)లో 73, 2(బి)లో 75, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 60 మార్కులు సాధించింది. ఇంగ్లీషులో మాత్రం ఐదు మార్కులే వచ్చినట్టు చూపించింది. దీంతో మొత్తం 892 మార్కులు సాధించినప్పటికీ ఆమె ఫెయిల్ అయింది. బాగా చదివే ఆమెకు ఇంగ్లీషులో ఐదు మార్కులే రావడంతో కన్నీరుమున్నీరవుతోంది.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రవేట్, కార్పొరేట్

## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి .

## రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన జిల్లా కార్యదర్శి మహేష్



కర్నూలు : : జిల్లా విద్యాశాఖ అధికారి కి రిపబ్లిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్ వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా సంవత్సరానికి ముందుగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకపోయినా జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు ఇష్టం వచ్చినట్లు రంగు రంగు కరపత్రాలను పంచుతూ తప్పుడు ప్రచారము చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభలకు గురిచేస్తూ ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని అలాచేస్తున్నా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల జిల్లా లోని విద్యాశాఖ అధికారులు ఏమి తెలియనట్లుగా వ్యవహరించడాన్ని చూస్తూ ఉంటే ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్నట్టు అర్థం అవుతుందని తెలిపారు. అక్రమ అడ్మిషన్లు చేయడమే కాకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్, బెల్ట్, షూ, మరియు ఇతర స్టేషనరీలు తప్పనిసరిగా మా స్కూల్లోనే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులనూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఇలా చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని. విద్యా సంస్థల అవలంబిస్తున్న ధోరణిని నియంత్రించకపోతే భవిష్యత్తులో కార్పొరేట్ విద్యాసంస్థలపై అడ్మిషన్ల పేరుతో పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారని టార్గెట్ ఇచ్చి మరి ముందస్తు అక్రమ అడ్మిషన్ చేస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని నియంత్రించకపోతే భవిష్యత్తులో చిన్న బడ్జెట్ ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ పాఠశాలలో మూతపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మధు పాల్గొన్నారు.

# కమాటి,కుడుముల అంకమ్మ మృతి.

## (జవహర్ నాయక్:- గిరిజన సంక్షేమ సంఘం నాయకులు)





ఆత్మకూరు :ఆత్మకూరు:- నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు గ్రామానికి చెందిన కుడుముల అంకమ్మ (వయస్సు 40 సంవత్సరాలు) మృతి చెంచు గిరిజనులకు తీరని లోటు అని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు జవహర్ నాయక్ అన్నారు. గురువారం నాడు ఆత్మకూరు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంకమ్మ బైర్లూటి సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కమాటిగా పనిచేసేదని, ఎండాకాలం సెలవులు ఇవ్వడంతో సొంత గ్రామం కొట్టాల చెరువు కు పోవటం జరిగిందని.అంకమ్మ తొమ్మిదో నెల గర్భవతి ఈరోజు తెల్లవారు ఝామున స్టోక్ రావటంతో ఆత్మకూరు ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని పోవటం జరిగింది.అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.అంకమ్మకు భర్త వలి,కుమారుడు దరగయ్య (16 సంవత్సరాలు),కుమార్తె ధరణి (15 సంవత్సరాలు) ఉన్నారు.అంకమ్మ మృతి చెంచు గిరిజనులకు తీరని లోటు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. అధికారులు వెంటనే స్పందించి మట్టి ఖర్చులకు గాను 25 వేల రూపాయలు,మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమెకు వచ్చేటటువంటి డబ్బులు చెల్లించాలని, కుటుంబములో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సదాశివపురం జడ్పీ హైస్కూల్ టాపర్ నిరోష..!!

## టాపర్ నిరోషా ఉన్నత స్థాయికి ఎదగాలి..!!

## ప్రధానోపాధ్యాయులు ఏఎస్ శంకర్ రెడ్డి



కేవీబీ పురం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తిరుపతి జిల్లా కెవిబి పురం మండలం సదాశివ పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎస్. నిరోషా టాపర్ నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు ఏ.ఎస్. శంకర్ రెడ్డి (ఎఫ్ ఎ సి) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీ కండ్రిగ గ్రామానికి చెందిన నిరోష ఎంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థిని అని, చదువుతోపాటు సంస్కారం ఉన్న విద్యార్థిని అని ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి తెలిపారు. నిరోషా 528 మార్కులతో టాపర్ గా నిలిచిందన్నారు. క్రమశిక్షణ మరియు చదువుపై ఉన్న శ్రద్ధ టాపర్ గా నిలిచిన నిరోష భవిష్యత్తులో కలెక్టర్ గా ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి మరియు సిఆర్ సి ప్రాథమిక పాఠశాలల కన్వీనర్ మూర్తి రమేష్ (వడ్డీ కండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు) ఆకాంక్షించారు. అత్యుత్తమ మార్కులు సాధించి సదాశివపురం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ కు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన నిరోషాను ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు సిఆర్సి ప్రాథమిక పాఠశాలల కన్వీనర్ మూర్తి రమేష్ స్థానిక సర్పంచి రామ్మోహన్ వర్మ (కె వి బి పురం మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు) ఎస్ఎంసి చైర్మన్ పురుషోత్తం వైస్ చైర్మన్ అశ్విని ఎస్ఎంసి కమిటీ మెంబర్ రాము తదితరులు అశ్విని అభినందించారు.

# ప్రభుత్వ సర్వేల ఎఫెక్ట్...!!

## సచివాలయాల ముమ్మర తనిఖీలకు శ్రీకారం...!!

## సర్వేలు పూర్తి చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టండి...!!

## తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి..!!

## సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన ఎంపీడీవో రాధా రాణి

కెవిబిపురం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ రకాల సర్వే నిర్వహణను సిబ్బంది





ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కే వి బి పురం మండలం ఎంపీడీవో రాధా రాణి దిశా నిర్దేశం చేశారు. కే వి బి పురం మండలంలో 19 సచివాలయాలు ఉన్న నేపథ్యంలో ఎంపీడీవో రాధా రాణి తనిఖీలు ముమ్మరం చేశారు. ఎప్పటికప్పుడు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాలు నిర్వహించి ఆదేశాలు జారీ చేయడమే కాకుండా ఆకస్మికంగా సచివాలయాలను తనిఖీల సైతం నిర్వహిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. సర్వే (10 రకాల సర్వే కొనసాగుతున్న నేపథ్యం) పూర్తి చేయడమే కాకుండా 19 సచివాలయ పరిధికి సంబంధించి ఏ గ్రామంలో కూడా వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు కలిగి ఉండాలని సిబ్బందిని ఎంపిడిఓ రాధా రాణి ఆదేశించారు. సచివాలయాల ముమ్మర తనిఖీ లో సిబ్బంది సమయపాలన, రికార్డుల పరిశీలన, సిస్టం పరిశీలన సైతం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని మిద్ది కండ్రిగ, ఆరే, సదాశివపురం, రాయిపేడు సచివాలయాలను ఆకస్మికంగా ఎంపీడీవో రాధా రాణి తనిఖీ నిర్వహించారు. ఎండలు మండుతున్న వేల ఉష్ణోగ్రత ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని ఆరోగ్య కేంద్రాలు ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎల్లవేళలా ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తెలపాలని అదేవిధంగా అనారోగ్యానికి గురైన వారికి వైద్యం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. కే వి బి పురం మండల ప్రజల సైతం ఎండల్లో జాగ్రత్తగా ఉండాలని అవసరమైతేనే ప్రయాణాలు చేయాలని సూచించారు. వేసవి దృశ్య ఆహార పదార్థాల విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య కేంద్రాలు ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ సైతం ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకోవాలని వేసవి దృష్ట్యా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.



## ఆత్మకూరులో విశ్వహిందూ పరిషత్

# ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ.



ఆత్మకూరు ఏప్రిల్ 25. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో పహల్గామ్ఉగ్రవాది దాడులను నిర్వహిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు .కొవ్వొత్తుల తో ర్యాలీ నిరసన జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి తిక్కయ్య దర్గా మీదుగా గౌడ్ సెంటర్ చేరుకొని గౌడ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వి.హెచ్. పి నాయకులు మాట్లాడుతూ పహల్గామ్ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా పరిగణిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదుల సంస్థలకు తీరని గుణపాఠం చెప్పాలని ప్రధానమంత్రికి డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన భారతమాత ముద్దుబిడ్డలు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు కులమతాలకు అతీతంగా ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## :- డిప్యూటీ డిఎం మరియు హెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి



పత్తికొండ :- మలేరియా రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా డిప్యూటీ డిఎం మరియు హెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి కోరారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లొ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామిరెడ్డి గారు మాట్లాడుతూ "మలేరియా అంతం మనతోనే" అంశం పై ప్రజలకు వివరించారు.దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ,ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని,ఆడ అనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా చలి, వణుకు తో కూడిన జ్వరము వస్తుందని ఆయన తెలిపారు. రక్త పరీక్షలు చేయించుకుని, మందులు వాడాలని, దోమలు పెరగకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఇంటి పరిసరాలలో రోళ్ళు, టైర్లు, కొబ్బరి బొండాలు, టెంకాయచిప్పలు, ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడాలని, ఫ్రైడే డ్రైడే పాటించాలని, సాయంత్ర పూట వేపాకుపొగ వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్, ప్రకాష్, వరలక్ష్మీ, ఉమామహేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు చాముండేశ్వరి, శంకరమ్మ, కలావతి, చైతన్య, వసుంధర, లక్ష్మీనరసమ్మ, రుద్రమ్మ, పుష్పాంజలి, లలిత, సుప్రియ, గౌషియభాను, ఐసీటీసీ సిబ్బంది కర్రెన్న , సురేష్, క్షయ ల్యాబ్ సూపర్వైజర్ మమత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## మాణిక్యమ్మ సెల వద్ద నివాసం ఉండే చెంచు

# గిరిజనుల గుడిసెలకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ.

(మాణిక్యమ్మ సెల చెంచు గిరిజనుల గుడిసెల కు టార్పాలిన్ పట్టాలు కప్పిన శ్రీ కే వెంకట శివ ప్రసాద్,పి ఓ, ఐ టి డి ఎ, తాసిల్దార్ శ్రీ కె.వి శ్రీనివాసులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల)



ఆత్మకూరు ఏప్రిల్ 25. : నల్లమల అడవుల్లో నివాసం ఉండే చెంచు గిరిజనులకు నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీమతి రాజకుమారి గణియ వారి ఆదేశాల మేరకు శ్రీశైలంలోని చెంచుగూడెం మాణిక్యమ్మ సెల వద్ద నివాసం ఉండే చెంచులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీశైలం ఐటీడీఏ శ్రీ కే వెంకట శివ ప్రసాద్, కె వి శ్రీనివాసులు తాసిల్దార్ శ్రీశైలం, రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల వారి చేతుల మీదుగా ఈరోజు 25 ఏప్రిల్ 2025వ తేదీన 30 చెంచు గిరిజనుల (అడవిబిడ్డలు) కుటుంబాలకు శ్రీశైలం సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య ఆధ్వర్యంలో పంచడం జరిగింది. చెంచులు నివాసం ఉండేది అడవి ప్రాంతం కావున వర్షాలకు ఎండలకు ఇబ్బంది లేని విధంగా టార్పాలిన్ పట్టాలను చెంచు గుడిసెలపై కప్పి చెంచు గిరిజనులకు తగు సూచనలు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు అందిస్తున్నవాటిని సద్వినియోగంగా వినియోగించుకుంటే భవిష్యత్ లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని చెంచుల అభివృద్ధికి రెడ్ క్రాస్ సొసైటీ తరుపున భవిష్యత్ కార్యక్రమాలు చేపడతామని, శ్రీశైలం లో శివరాత్రి,ఉగాది పర్వదినాలలో స్థానిక రెడ్ క్రాస్ సభ్యులు ఎంతో సేవలు చేశారని స్థానిక రెడ్ క్రాస్ కు అధికారులు సహకరిస్తే జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర కమిటీ సహకారంతో అడవి బిడ్డలకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు

# చదువుకున్న యువత బాగుపడాలనే ఈ మెగా జాబ్ మేళా

## సత్యవేడు మెగా జాబ్ కు 17 కంపెనీలు రావడం సంతోషం

## అర్హత ఉన్న అందరికీ ఉద్యోగాలు రావాలి

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్ష




సత్యవేడు: చదువుకున్న యువత బాగుపడాలన్న మంచి ఉద్దేశ్యంతోనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం మెగా జాబ్ మేళా లను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం సత్యవేడు లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు ఎమ్మెల్యే హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మేళా కు మొత్తం 17 కంపెనీలు రావడం సంతోషం ఉందన్నారు. తల్లిదండ్రులు కష్టంతో చదువుకున్న మన ప్రాంత యువత అందరికీ ఉద్యోగ అవకాశాలు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సత్యవేడు నియోజకవర్గంలో శ్రీసిటీ ఉండడం, అందులో సుమారు 220 కంపెనీలు నెలకొల్పడం మన అందరి అదృష్టమన్నారు. మన ప్రాంతంలో చదువుకున్న యువత అందరికీ శ్రీ సిటీ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని, ఇందుకు శ్రీసిటీ సంపూర్ణ సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత జల్సాలకు అలవాటు పడి పెడదారి పట్టకుండా చక్కగా చదువుకొని, ఉద్యోగం పొంది తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అభిలషించారు. అలాగే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు ఫించన్లు 4 వేలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ మే నెల నుండి కొత్తగా 90 వేల ఫించన్లు మంజూరు చేసి పంపిణీకి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం మెగా జాబ్ మేళా ద్వారా కంపెనీలకు చెందిన హెచ్.ఆర్ ప్రతినిధులు యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదువుకున్న యువత, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, బిజెపి, జన సేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన

# శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు.

## విద్యార్థులను శాలువల తో పూల బొకేల తో సన్మానించిన శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ బి.వి. రమణారెడ్డి.











ఆత్మకూరు పట్టణంలోని శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. స్కూల్లో పదో తరగతి చదివే మొత్తం విద్యార్థులు 13 మంది ఉండగా 13 మంది విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. డి. అర్షియా 600/587 మార్కుల సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచారు.నీరజ కౌసల్య కు 600/580 మార్కులు,దిషంద్ర 600/571 మార్కులను సాధించారు.600/550 మార్కులను సాధించినవారు 7 మంది ఉన్నారు. అత్యధిక మార్కులు సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.వి. రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి శాలువాలతో పూల బొకేలతో విద్యార్థులను సన్మానించి ప్రశంసలు కురిపించారు.

# చిన్మయ బాలల వేసవి సంస్కార సాధన శిబిరం.



:కర్నూలు : చిన్మయ మిషన్ కర్నూలు శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు .వెంకటరమణ కాలనీలో ఉన్న చిన్మయ ప్రభావాలి లో జరిగిన శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో పూజ్య స్వామిని సుప్రీమానంద సరస్వతి మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుంచి మే 12 వరకు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నామన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ శిక్షణ పొందిన విద్యార్థులకు చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ ,శాస్త్రీయ నృత్యాలు ,భగవద్గీత పోటీలు, భక్తి గీతాలు పోటీలు, యోగా పోటీలు నిర్వహిం చనున్నామన్నారు.

# పాకిస్తాన్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

## - రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్




: కాన్పూర్ : లోక్ జాన్‌శక్తి పార్టీ రామ్ విలాస్ ఉగ్రవాదం యొక్క దిష్టిబొమ్మను కాల్చారు.పాకిస్తాన్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలనీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ డిమాండ్ చేశారు. జమ్మూ, కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి రెండు డజనుకు పైగా ప్రజల మరణం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని కలిగించింది. లోక్ జాన్‌షక్తి పార్టీ రామ్ విలాస్ ఈ దాడిలో మరణించినవారికి నివాళి అర్పించడానికి కాన్పూర్ నగరంలోని నౌబాస్తాలోని గెలాక్సీ టవర్ నుండి కొవ్వొత్తి మార్చ్ తీసుకున్నారు. అధికారి నౌబాస్తా బైపాస్‌కు చేరుకున్న వెంటనే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ నాయకత్వంలో ఉగ్రవాదం యొక్క దిష్టిబొమ్మను కాల్చారు. ఇందులో ఉగ్రవాద దాడితో తీవ్రంగా ఖండించబడిన రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ సింగ్ మాట్లాడుతూ, భారతదేశంలో నివసిస్తున్న నేషనల్ వ్యతిరేక శక్తులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దాడిలో స్థానికులు పాల్గొన్నారని, వారికి కూడా శిక్ష విధించాలని ఆయన అన్నారు. అమాయక మరియు నిరాయుధ ప్రజలను చంపడం ద్వారా గొప్ప నేరాలు ఉండవు. పహల్గమ్, జమ్మూ, కాశ్మీర్‌లో ఉగ్రవాదులు ఈ నేరానికి పాల్పడ్డారు, ఈ ఘోరమైన సంఘటన మొత్తం భారతీయుల రక్తాన్ని చేసింది. భద్రతా లోపం ఎక్కడ జరిగిందో జిల్లా అధ్యక్షుడు విపిన్ యాదవ్ ప్రశ్నించారు. ఇది అంత పెద్ద ఉగ్రవాద దాడి. అమర్నాథ్ యాత్ర రాబోయే రోజుల్లో ప్రారంభమవుతుంది. బ్యాచ్ పహల్గామ్ నుండి బయలుదేరుతుంది. ఈ ప్రయాణం గురించి భయం యొక్క వాతావరణం సృష్టించబడుతోంది. ఈ విషయంలో, ప్రజలు మరియు దేశంలోని అన్ని పార్టీలు ప్రభుత్వంతో ఉన్నాయి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ దాడిని ఖండించారు మరియు ఉగ్రవాదాన్ని సొసైటీపై ఒక ప్రదేశంగా అభివర్ణించారు. బయలుదేరిన ఆత్మల శాంతి కోసం అధికారులు రెండు -నిమిషాల నిశ్శబ్దం ఉంచారు, ఈ ఉగ్రవాద సంఘటనకు వ్యతిరేకంగా దేశం నిరసనగా దేశం ఐక్యంగా ఉందని ప్రస్తుతం ఉన్న ప్రజలు చెప్పారు. పాకిస్తాన్ పై గట్టి చర్య ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తోంది

# టిడిపి కార్యాలయంలో సురేంద్ర నాయుడు కు ఘన నివాళులు



ఆలూరు : ఆలూరు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు సురేంద్ర నాయుడు కు ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఆలూరు టీడీపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ శు క్రవారం ఉదయం టిడిపి కార్యకర్త సురేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి విన్నతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, బెల్దోన కిష్టప్ప, గుమ్మనూరు నారాయణ, తిమ్మయ్య, రామ్నాథ్ యాదవ్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు టిడిపి కార్యకర్తలు,క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# హంద్రీ నీవా ద్వారా దేవన కొండ మండలానికి సాగు నీరు అందించాలి .

## ఏపీ రైతు సంఘం దేవనకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ .

## దేవనకొండ మండలానికి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

## ఏపీ రైతు సంఘం దేవన మండల కార్య దర్శి కోటకొండ సి. సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



దేవనకొండ :దేవనకొండ మండల పరిధిలోని గుడిమరాళ్ళ గ్రామం లో రైతు లతో సంత కాల సేకరణ ప్రారంభించారు. ఈ సంధ్బంగా కోట కొండ సూరి మాట్లా డుతూ ఈ ప్రాంతం కరువు కు నిలయమైనది . పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర, అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఆందోళనచేయడం జరిగిందిందని అయన తెలిపారు హంద్రీ నీవా కు గుండ్ల కొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు పొలాలకు సాగునీరు అందించాలి , అదేవిధంగా భానుకుంట చెరువు , గుడిమిరాళ్ల, నిమ్మల బండ, తుమ్మలచెరువు, బంటుపల్లి, అనుకుంట చెరువు, చెల్లెలు చెలిమిల, బండపల్లి చెరువు, కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం చెరువు, హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరం అయిన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. సాగు నీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతు లందరిని ఐక్యంచేసీ పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు సంత కాల సేకరణ. ఉద్యమం ప్రారంభం మాత్రమే అని ఆయన తెలిపారు రాబోయే కాలంలో సాగునీరు సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పోరాట కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని ఆయన అన్నారు ఈ కార్య క్రమం లో కృష్ణ, కౌలుట్ల రామాంజనేయులు, ప్రభాకరు, అనిల్ కుమార్,మరియు రైతులు పెద్దఎత్తునపాల్గొన్నారు.

## ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డు అందుకున్న నరసింహులు



పత్తికొండ :- ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డు ను పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు అందుకున్నాడు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డు కు నరసింహులు ను ప్రకటించారు. శుక్రవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి భాస్కర్ అవార్డు ను నరసింహులు కి అందించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, రాష్ట్ర నాయకుడు పందికోన రామానాయుడు, కేడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ , మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ముదీపిక, ఎంపీపీ నారాయణ దాసు, పలువురు వార్డు మెంబర్లు, అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఆయన కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలి

### సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్యకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి



సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గానికి కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నయ్యను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం ఎమ్మెల్యే తిరుపతి లోని సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమని, అధిక సంఖ్యలో ఎస్సీ లు ఉన్నారని వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్య సత్యవేడు కు తక్కువగా ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తన నియోజవర్గంలోని ఎస్సీ జనాభాకు అనుగుణంగా రుణాల సంఖ్యను పెంచి ఎస్సీ లను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన విజ్ఞప్తికి సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్య సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ తదితరులు ఉన్నారు.

## మలేరియా అంతం మనతోనే

### : వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి, సర్దార్ వలి .

వజ్రకరూరులో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ.




: వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనా ఫిలాస దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. చలి జ్వరం తలనొప్పి ఒళ్ళు నొప్పులు తీవ్రంగా వణకడం కండరాల బలహీనత చాతిలో నొప్పిగా ఉండటం దగ్గు చెమటలు పట్టడం వాంతులు విరోచనాలు నీరసంగా ఉండటం ఆయాసం లాంటి లక్షణాల తో బాధపడతారని చిన్న పసి పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఈ వ్యాధితో బాధపడతారని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడు కొనట ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదుడువాపు బోదకాలు జికా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు భ్రమరాంబ, సుకన్య, తిరుమల, పద్మ, జయమ్మ, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ లలితమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమృతాపురంలో హత్య



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం ఆలహర్వి మండలం అమృతపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వైయస్సార్సి పార్టీకి చెందిన కమ్మ చిన్న వెంకటేష్ చౌదరి నిగుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరి పరిశీలిస్తున్నారు.

## స్వార్థపూరిత మాటలు మానుకోవాలి శశికళ కృష్ణమోహన్ దంపతులకు హితబోధ జడ్పిటిసి లింగన్న.

ఆలూరు : ఆలూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు హాలహర్వి మండల జడ్పిటిసి



లింగన్న, మొలగవల్లి కురువ హనుమప్ప మాట్లాడుతూ నిన్న శశికళ,కృష్ణమోహన్ వీరు మాట్లాడిన మాటలను దుయ్యబట్టారు మా నాయకుడు రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడడం విడ్డూరమని మీస్థాయి తగ్గట్టు మీరు మాట్లాడాలని ఈ నియోజకవర్గంలో మీకు ఎలాంటి గుర్తింపు లేదని అసలు మీ పార్టీలోనే మిమ్మల్ని ఎవ్వరూ పట్టించుకోవడంలేదని మీ స్వార్థానికి అనుకూలంగా మీరు మాట్లాడుతున్నారని అసలు మీరు ఏమి మాట్లాడుతున్నారో కూడా తెలియని అయోమయ స్థితిలో మీరు ఉన్నారని మీ భర్త ఒక విధంగా మాట్లాడుతారు మీరు ఒక విధంగా మాట్లాడుతారు మీరు పెట్టిన మీడియా సమావేశంలో మీరు ఏం మాట్లాడుతున్నారో మీకే తెలియక తికమక అవుతున్నారని మీ వల్ల పార్టీకే నష్టం కలుగుతుందని మీ వైయస్సార్ పార్టీ నాయకులే గుసగుసలాడుతున్నారని బోగట్ట అందుకేనేమో మీరు పెట్టిన మీడియా సమావేశానికి పార్టీ తరఫున నాయకులు కానీ కార్యకర్తలు కానీ ఎవ్వరు రాలేదు మీరు ఇలాగే కొనసాగితే మీ స్వార్త పూరితమైన ప్రవర్తనలో మార్పు రాకపోతే మీ పరిస్థితి ఇంకా దిగజారి పోతుందని తెలిపారు. ఎలక్షన్లకు ముందు కురువ గర్జన పెట్టి ఆ గర్జనకు జిల్లా స్థాయిలో ఎవరు తోచిన విధంగా వారు ధన రూపకంగా, వాహన రూపకంగా, సరుకులు రూపకంగా సహాయ సహకారాలు అందించారని అందరూ చందాలు వేసుకుని అందరి సహకారం వల్లే ఆ సభ అంత సక్సెస్ అయిందని ఆ సభలో మీరు ఏమి మాట్లాడారో తెలుసా.. కర్నూలు జిల్లాలో మన కులస్తులను గుర్తించిన ఏ పార్టీ అయినా సరే ఎమ్మెల్యే గాని ఎంపీ టికెట్ గాని ఇస్తే మనమందరం కలిసి ఆ పార్టీకి మద్దతు తెలిపి మన కులా నాయకునికి ఇచ్చిన ఎంపీ ఎమ్మెల్యే సీట్లను గెలిపించుకోవాలని ఆ నిండు సభలో అందరూ మాట్లాడడం జరిగింది మరి మీరు మాట్లాడిన మాటనే మీరు నిలబెట్టుకోలేక మీరే మీ స్వార్థం కొరకు వైయస్సార్ పార్టీలోకి వెళ్లి మాకు నీతులు చెబుతారా అని తెలిపారు అదేవిధంగా మీరు ప్రెస్ మీట్ లో ఒక మాట మాట్లాడారు కర్ణాటక వాళ్ళు మంచివారు సౌమ్యులు కావున మేము డిప్యూటీ మేయర్ అయ్యామని తెలిపారు అయితే మీ దృష్టిలో ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఆంధ్ర వాళ్ళు చెడ్డ వాళ్లని అర్థమా.. కురుబ కురుమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప పార్టీలో మచ్చలేని నాయకుడు కావున మా ఆది నాయకుడు నారా చంద్రబాబునాయుడు గుర్తించి ఆయనకు చైర్మన్ పదవి ఇచ్చారని మీలాగా స్వార్థపూరిత రాజకీయాలు చేయరని తెలిపారు ఈ కార్యక్రమంలో రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే కేజీ బంగారం ఇప్పిస్తానంటూ టోకరా .

కర్నూలు టూ టౌన్ లో బాధితులు ఫిర్యాదు .

నిందితుడు అరెస్టు, 45.91 లక్షలు రికవరీ .

సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి,

ముద్దాయిని గుర్తించిన పోలీసులు.





కర్నూలు క్రైమ్ : ఎవరైనా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటే నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. తక్కువ ధరకే కేజీ బంగారాన్ని ఇప్పించి అధిక లాభానికి అదే బంగారాన్ని అమ్మి సొమ్ము చేయిస్తానని నమ్మించి డబ్బుతో పరారైన నిందితున్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సంధర్భంగా శుక్రవారం కర్నూల్ డిఎస్పి డిఎస్పీ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్, విజయనగర్ కాలనీకి చెందిన రంగు నాగేష్ అలియాస్ నాగిరెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్ లోని సనత్ నగర్ లో నివాసం ఉంటున్న సంతోషమ్మను కలిసి తనకు రూ.60 లక్షలు ఇస్తే కేజీ బంగారాన్ని కొనిపెట్టి, అదే బంగారాన్ని రూ.30 లక్షల లాభంతో రూ.90 లక్షలకు అమ్మి పెడతానని హామీ ఇచ్చాడన్నారు. అతని మాటలు నమ్మిన సంతోషమ్మ ఆశ పడి కొద్ది రోజుల క్రితం తన భర్త సొంత ఇంటిని అమ్మగా వచ్చిన రూ. 48.50 లక్షలను ఏప్రిల్ 19 వ తేదిన నిందితునికి ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఒప్పందం ప్రకారం నిందితుడు నగేష్ తాను తెచ్చుకున్న అద్దె కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి కర్నూలు వచ్చారు. సంతోషమ్మ దంపతులను ఎక్కించుకొని కర్నూలు నగరంలోని సాయిబాబా ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ వారిని అక్కడ వేచి ఉండమని చెప్పి వారు తెచ్చిన రూ.48.50 లక్షల డబ్బుతో కూడిన బ్యాగుతో కారులో పరారయ్యాడు. అసలు విషయం తెలుసుకున్న బాధితురాలు సంతోషమ్మ తన భర్తతో కలిసి ఏప్రిల్ 21 వ తేదీ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లో కింద నమోదు చేశారు. ఈ మేరకు సీఐ జీవి నాగరాజరావు కేసు నమోదు చేసుకుని తన సిబ్బంది రవి , మహేంద్ర తో కలిసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయి ని హైదరాబాదు సిటిలో అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.45.91 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరకు బంగారాన్ని ఇప్పిస్తామని చెప్పినా, ఇతర కారణాల వల్ల అధిక లాభం చేకూరుస్తామని చెప్పినా నమ్మి మోసపోవద్దని ఎవరైనా అనుమానితులు ఉంటే దయచేసి పోలీసు వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, కర్నూలు టు టౌన్ ఎస్సై మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు, కానిస్టేబుళ్ళు రవి కుమార్, మహేంద్ర, రంగముని , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి ఆంక్షలు విధించాలి....

– విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య......



కర్నూలు : విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కాశ్మీర్ లో ఉగ్రమూకల చేతిలో దారుణంగా హత్య గావింపబడిన హిందూ బంధువులకు అశ్రు నివాళి అందించే శ్రద్ధాంజలి శిబిరంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ... కాశ్మీర్ లోని పేహేల్గావ్ లో పాకిస్తాన్ ఉగ్రమూకలు ఏతప్పు చేయని అమాయక హిందూబంధువులను, నూతనంగా వివాహం చేసుకుని అందమైన తమ వైవాహిక జీవనాన్ని ఆనందంగా గడపాలని వచ్చిన ఆ రెండు జంట,కాళ్ళ పారాణి ఆరకముందే...ఆ అమ్మాయిల భర్తలను వారి కళ్ళెదుటే తలలో బుల్లెట్లు దింపి కాల్చిచంపిన ఆ ముష్కర ఉగ్రవాదులు ఏమి ఆశిస్తున్నారు, హిందువులే వారి లక్ష్యం...భారతదేశంలో మెజారిటీ గా ఉన్న హిందువులను భయభ్రాంతులకు గురి చేసి దేశం వదిలి పారిపోయే లా చేయాలన్నదే వారి లక్ష్యం.దీనికోసం సిగ్గు ఎగ్గూ లేని ఓటుబ్యాంకు రాజకీయాలు చేసే కుహనా లౌకికవాదులు, మేధావులు ఇతోధికంగా వారికి సహాయం చేస్తున్నారు. ఇది ఇలాగే జరిగితే ఒకప్పుడు హిందువు ఉండేవాడు అనే రోజులు రావడానికి ఆశ్చర్య పడక్కరలేదు. కుల,భాష,వర్ణం,వర్గాలకు అతీతంగా ఇప్పటికైనా స్పందించు,ఉగ్రవాదానికీ లేక ఉగ్రవాదికి వ్యతిరేకంగా, మన తీవ్రమైన స్వరాన్ని ....వినిపించాలని పిలుపునిచ్చారు. విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ... హిందువులలోని అనైక్యత వల్ల రాబోయే రోజుల్లో ఎప్పటికైనా " ఒక మతం(ధర్మం) ఉన్నది ఎప్పుడూ తీవ్రవాదులు ఏమి చేసినా భరిస్తూ నిస్తేజంగా నోరుమూసుకుని పడిఉంటారని,వీళ్ళు ఎప్పటికీ సంఘటితం(కలవలేరన్న) భావన కలిగితే ఏదైనా సంఘటన జరిగితే 2 రోజులు మాట్లాడుకుని మర్చిపోతారు అని తెలిసిన రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను వెంటాడటం మొదలెడతారు..ఇప్పటికైనా కళ్ళుతెరవండి....అందరూ నావాళ్ళు,అంతా మంచే జరుగుతుందని భావించే నిన్ను,నీ కుటుంబాన్ని, నిర్దాక్షిణ్యంగా ...మతం కోసం మారణ కాండను జరిపే గుంట నక్కలు కాచుకుని ఉన్నాయి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఇంకా విచ్చేసిన ఆర్.యస్.యస్.నాయకులు, కుల సంఘాల కార్యకర్తలు,లితాపీఠం వ్యవస్థాపకులు సుబ్బి స్వామి( మేడా సుబ్రహ్మణ్యం),విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్,విశేష సంపర్క కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ.... పహల్గావ్ లోని బైసారం కొండల లోయ ప్రాంతంలోని మైదానంలో " మినీ స్విజర్లాండ్ " గా పిలిచే ఆ ప్రదేశంలో ప్రశాంతంగా అమాయక ప్రజలు ప్రకృతిని ఆస్వాదిస్తున్న వేళ హఠాత్తుగా సైనిక దుస్తుల్లో వచ్చిన 6 ఉగ్రమూకలు మంది నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు, మరో 20 మంది గాయపడడానికి కారకులైనారు. మతం పేరుతో కాశ్మీర్లో పాకిస్తాన్ చేస్తున్న ఉగ్ర మారణ హోమాన్ని ఇకనైనా ఆపకపోతే ఆ దేశంపై యుద్ధం ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. అభం శుభం తెలియని సామాన్య హిందూ ఆడవాళ్లు,మగవాళ్ళు వారి మతాన్ని అడిగి మరి చంపిన పద్ధతిని చూస్తే మతం కోసం మారణ హోమం చేస్తున్న ఉగ్రమూకల పిరికిపంద చర్యలు చాలా తీవ్రంగా ఉండాలని పిలుపునిచ్చారు.... ఈ కార్యక్రమంలో సందడి మహేష్ రాష్ట్ర కోశాధికారి, అనంత విశ్వప్రసాద్ రాష్ట్ర ధర్మ ప్రచార ప్రముఖ, ఈ పూరి నాగరాజు విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, జంపాల నవీన్ కుమార్ జిల్లా సామాజిక ప్రముఖ,శివకోటి చంద్రశేఖర్ జిల్లా మందిర ప్రముఖ, గోరంట్ల రమణ విభాగ్ సమరసత ప్రముఖ, బాబురావు, ఉపేంద్ర నాయక్, అనిల్ సింగ్, ముత్యాల ఈశ్వర్, బీసన్న, జయప్రకాశ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని ఖండిద్దాం అమరులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం అను నినాదంతో నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ




నంద్యాల : జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గామ్ వద్ద జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పించేందుకు నంద్యాలలో ఎన్ఎండి



ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించబడింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీచౌక్ వరకు ఈ భారీ నిరసన ర్యాలీ జరిగింది. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి



ఎన్ఎండి ఫిరోజ్ గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్లు, వ్యాపారవేత్తలు, నంద్యాల జిల్లా ఇమాముల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పౌరసమాజం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ దాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, మరెంతోమంది గాయపడటం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ దాడి దేశంపై జరిగిన దాడిగా చూస్తున్నామని భారతీయుల మనోధైర్యాన్ని శత్రు బుల్లెట్లు ఎప్పటికీ ఆపలేవన్నారు. ఉగ్రవాదాన్ని తక్షణమే తుడిచిపెట్టేలా భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అదే విధంగా నంద్యాలలో ఒక్క పిలుపుతో నంద్యాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు డాక్టర్లు, అడ్వాకేట్లు, వ్యాపారస్తులు, నంద్యాల ప్రజలు అన్ని వర్గాల వారు ఐకమత్యంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు ప్రశంసించారు.

## ఉదయాన్నే ఇది తాగితే మధుమేహం పరార్..



యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే, రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, %ాణా% అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. ఆపిల్ సైడర్ వెనిగర్( ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయులు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయులను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

### అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,: రోడ్డు భద్రతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత కింద ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలని ఆర్టీసీ ఆర్ఎంను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ పట్టణ ప్రాంతాలలో ప్రతి వార్డులలో చలివేంద్రియాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తలు వహిస్తూ వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనీ డీఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవసరమైన అవగాహన కల్పించడం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఎస్పీలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో అనధికార విదేశీ మద్యం నిల్వలు ఒకరు అరెస్ట్



విజయవాడ, : విశ్వసనీయ సమాచారం ఆధారంగా, మల్టీ జోన్- మంగళగిరికి చెందిన ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండ్ సి. మధు బాబు ఆధ్వర్యంలో, విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, సిబ్బంది సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అనేక రాష్ట్రాలు, విదేశీ బ్రాండ్లతో కూడిన స్కాచ్ మద్యం నిల్వలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడిలో 123 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇవి 30 మిల్లీలీటర్ల నుండి 2 లీటర్ల వరకు వివిధ పరిమాణాలలో ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న మద్యం బ్రాండ్లు గోవా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మలేసియా, సింగపూర్ వంటి విదేశాల నుండీ తీసుకువచ్చినవిగా గుర్తించారు. ఈ మద్యం నిల్వను విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నున్న రోడ్‌లోని తోటవారి వీధిలోని శ్రీ కృష్ణ రెసిడెన్సీలో ఉన్న ఓ గృహంలో గుర్తించారు. చట్టపరమైన నోటీసు జారీ చేసి ఇంట్లో సోదా నిర్వహించి ఒక మహిళను అరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో, ఆమె అనేక ప్రాంతాలు సందర్శించినప్పుడు ఈ మద్యం కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసిందని అంగీకరించింది. ఆమె ఒక వివాహాలు, ఇతర ప్రైవేట్ ఈవెంట్లకు ఈవెంట్ మేనేజర్‌గా పని చేస్తూ, అలాంటి సందర్భాల్లో విజయవాడలోని ఎలైట్ వర్గాలకు మద్యం సరఫరా చేస్తుందని వెల్లడించింది. ఎక్సైజ్, జీఏడి ( రాజకీయం) శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు, ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కేసు విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా మల్టీ జోన్-, ఎస్.టి.ఎఫ్., మంగళగిరి మార్గదర్శకత్వంలో నమోదు చేయబడింది. మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# పిఠాపురంలో వంద పడకల ఆసుపత్రికి భూమిపూజ 9 నెలల్లోనే రూ.100 కోట్ల పనులు

### పిఠాపురం నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి పవన్ పర్యటన

### పిఠాపురంలో 9 నెలల్లో వంద కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టామన్న పవన్



అమరావతి : కూటమి ప్రభుత్వంలో నేతలందరం కలిసే పనిచేస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడినా పార్టీలతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలిచ్చామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. పిఠాపురంలో వంద పడకల ఆసుపత్రికి ఆయన భూమిపూజ చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఉప్పాడలో తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపానికి శంకుస్థాపన చేశారు. చేబ్రోలులో రామాలయానికి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే పిఠాపురం నియోజకవర్గంలో వంద కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడే సమస్య లేదని పవన్ స్పష్టం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎవరూ తప్పు చేసినా వదలబోమన్నారు. "కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే దాదాపు రూ.100 కోట్ల పైగా అభివృద్ధి పనులు స్టార్ట్ చేశాం. 30 పడకల ఆసుపత్రిని 100 బెడ్?ల హాస్పిటల్?గా మార్చాలని అందరూ కోరడంతో 34 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం మాట ఇస్తే ఎలా అయినా నెరవేరుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలను ముందుకు తీసుకుని వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో అందరం కలిసి పనిచేస్తున్నాం. శాంతిభద్రతల విషయంలో రాజీపడం. క్రిమినల్ యాక్టివిటీస్ చేస్తే వారిని మేము వెనకేసుకునిరామనే విషయం మీకు కూడా తెలుసు. అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. పార్టీలకు సంబంధం లేకుండా వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పాము. ఇంకా ఏమైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే కచ్చితంగా పరిష్కరిస్తారు. మేమంతా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు పనిచేస్తున్నాం.

# ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### డీలర్లకు బఫర్ అంటూ కోతలు పెట్టొద్దు

### డీలర్లకు కచ్చితమైన తూకంతో పూర్తి కోటా బియ్యం ఇవ్వాలని ఆదేశం

### చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### రెవెన్యూ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశం





రాప్తాడు : చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ స్టేజ్-2, ఎంఎల్ఎస్ పాయింట్ (బియ్యం గోదాం)ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె గోదాం వద్దకు వెళ్లి బియ్యం స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. గత నెలలో డీలర్లకు ఎంత బియ్యం సరఫరా చేశారన్నది రికార్డులు చూశారు. అలాగే బియ్యం బస్తాల తూకాల్ని కూడా పరిశీలించారు. డీలర్లకు ప్రతి నెల బఫర్ అంటూ కోతలు విధిస్తున్నారన్న ఫిర్యాదులపై ఆమె అధికారులనడిగి ఆరా తీశారు. గత వైకాపా ప్రభుత్వంలో చేసిన తప్పిదాలకు ఇప్పటి డీలర్లు, ప్రజలు ఎందుకు ఇబ్బంది పడాలని ప్రశ్నించారు. ఇక నుంచి బఫర్ తో సంబంధం లేకుండా డీలర్లకు పూర్తి కోటా బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే డీలర్లు కూడా రేషన్ కార్డు దారునికి తూకం తక్కువ లేకుండా బియ్యం అందించాలన్నారు. చాలా మంది పేదలకు రేషన్ బియ్యం ఆకలి తీరుస్తోందని.. ఇలాంటి చోట తూకాలు తక్కువ ఇస్తూ ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఇలాంటివి తన దృష్టికి వస్తే కచ్చితంగా డీలర్ షిప్ రద్దు చేసేందుకు కూడా వెనుకాడమని స్పష్టం చేశారు....

## రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే సునీత స్పందన

చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు తహసీల్దార్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యల్ని చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా భూసమస్యలు ఉన్నాయి. అలాగే ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం గురించి అర్జీలు ఇచ్చారు. భూసమస్యల్లో ఫ్రీ హోల్డ్, చుక్కల భూములు, అన్నదమ్ముల మధ్య భూ సమస్యలు వంటివి వచ్చాయి. ప్రతి అర్జీదారుడు చెప్పిన సమస్యను ఎమ్మెల్యే సునీత ఓపిగ్గా విన్నారు. కొన్ని సమస్యలకు ఎందుకు పరిష్కారం చూపలేదని రెవెన్యూ అధికారులను ఆరా తీశారు. ఎవరైనా ఒక సమస్య మీద వస్తే.. దాని పై వెంటనే స్పందించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై అప్పటికప్పుడు పరిష్కారం చూపకపోతే.. అవి క్రమంగా పెద్దవి అవుతాయన్నారు. అన్నదమ్ముల మధ్య పరిష్కారాలు కుటుంబసభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకుంటే బాగుంటుందన్నారు. ఇలాంటి వాటిని కోర్టుల వరకు తీసుకెళ్లి సమస్యల్ని పెద్దవి చేసుకోవద్దన్నారు. చుక్కల భూములు, ఫ్రీ హోల్డ్ వంటి వాటిని నిశితంగా పరిశీలించి రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక చొరవ చూపుతున్నారు

### ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీకి వెంటనే పరిష్కారం ఉంటుంది

### అర్బన్ టిడిపి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ లో టీడీపీ నాయకులు

### ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం



అనంతపురం : ప్రజా సమస్యల పరిష్కారాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. నగరంలో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకొన్నారు. ప్రజల సమస్యలు ఓపిగ్గా విని అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. ఇంకా పరిష్కారం కానీ వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నారని మరికొన్నింటికీ అవసరమైన నిధులు తీసుకొచ్చి పనులు చేపడుతున్నారన్నారు. ప్రజలకు జవాబుదారీగా పని చేసే ప్రభుత్వం ఇప్పుడు ఉందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, అధికార భాషా సంఘం మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల నరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, వడ్డే హరి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.యం, బాషా, ఎస్టీ ఎల్ నగర అధ్యక్షుడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ :

### టిటిడి ఈవో జె. శ్యామలరావు

### శ్రీవారి సేవలో వివిధ రంగాల నిపుణుల భాగస్వామ్యం



తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా దక్షిణ భారత దేశం నుంచి శ్రీవారి సేవ చేసేందుకు శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇచ్చి అత్యుత్తమ సేవకులుగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాక మెడికల్, విద్య, ఇంజనీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను ఐటీ అప్లికేషన్ లో అవసరమైన మార్పులు చేయాలన్నారు. ఇప్పటికే మరింత మెరుగైన శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా ఫౌండేషన్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శిక్షణలో మెడిటేషన్, యోగా, నైపుణ్యాభివృద్ధి, వైద్య సేవలు, సామర్థ్యాల పెంపు, అభిప్రాయ సేకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే శిక్షణ తీసుకున్న సీనియర్ శ్రీవారి సేవకులను మాస్టర్ ట్రైనర్స్ గా తీర్చిదిద్దాలని సూచించారు. శ్రీవారి మహాత్యం, తిరుమల ప్రాముఖ్యత, శ్రీవారి సేవ విధి, విధానాలు, సేవా నిరతి, మరింత నాణ్యమైన సేవలు, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ శిక్షణ జిల్లా స్థాయిలోను, ప్రాంతీయ స్థాయిలలోను, తిరుమలలోను ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, డీన్ అల్లాడి మోహన్, జీఎం ట్రాన్స్ పోర్ట్ శేషా రెడ్డి, అన్నదానం ప్రత్యేక అధికారి జీఎల్ ఎన్ శాస్త్రీ, డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్, డివైసిఫ్ శ్రీనివాసులు, బర్డ్ వైద్యులు డా. రామమూర్తి, సీఎంవో డా. నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతిలో సాగు చేయండి

### డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, : డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులు ఆదేశించారు. స్థానిక సాయి ఆ రామమునందు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కిసాన్ డ్రోన్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, మరియు కో కన్వీనర్లకు బ్యాంకు మరియు వ్యవసాయ అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం పుట్టపర్తి రూరల్ పరిధిలోని పోలీస్ పేరడ గ్రౌండ్ సమీపంలో పంట పొలాలలో డ్రోన్ వినియోగంపై జిల్లా కలెక్టర్ పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి డ్రోన్ ద్వారా పురుగు మందులు, ద్రవ ఎరువులు విత్తనాలు చల్లుకోవచ్చు,6-10 నిమిషాలలో ఒక ఎకరాకు పిచికారి, కేవలం 10 లీటర్ నీరు చాలు, పురుగు మందులు నివారణకు సమర్థవంతంగా పనిచేస్తాయి, విత్తనాలు కూడా వెదజల్లుకోవచ్చు తెలిపారు, గాలిలో 200 మీటర్ల వరకు ఎగురు గలదు డ్రోగో టెక్నాలిజీస్ డ్రోన్ ధర రూ.9.80 లక్షలుంటే రాయితీతో రూ.7.84 లక్షలతో అందిస్తారన్నారు. విహజ్ఞ టెక్నాలజీస్ వారి డ్రోన్ ధర రూ.9.81 లక్షలుంటే రాయితీతో రూ.7,84,800కే ఇస్తారన్నారు. రైతులకు దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఆధునిక పద్ధతుల్లో వ్యవయసాయాన్ని వృద్ధి చేసుకునేలా చూడాలని ఆయన పేర్కొ న్నారు. డ్రోన్లు వాడకం, డ్రోన్ అకౌంట్స్ ప్రారంభించడానికి లోన్లు మంజూరు, సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీ అందించడం జరుగుతుంది. స్వయం మహిళా సంఘాల గ్రూపులు కూడా డ్రోన్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో సుబ్బారావు, డిఆర్డిఏ పిడి నర్సయ్య, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సెరికల్చర్ అధికారి పద్మావతమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, రైతులు, కంపెనీ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com